కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
కీళ్లనొప్పులు అశక్తతను అణచి ద్రోక్కి పెందలకడ, అవయవములకు ఉత్సాహాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 229

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఐరిస్ సిరాలు
చాలా కలముల కు చాల మంచివి
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

బుధవారం 18-11-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

బందీలుగా పట్టుకున్న భారత గస్తీ పోలీసులపై చైనావారి హింస

విద్యకు సంబంధించిన లెక్కలు సేకరించటానికి అనుసరించవలసిన పద్ధతులను ప్రమాణీకరించేందుకు, ఇటువల ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన సదస్సును కేంద్ర విద్యాశాఖ సంయుక్త సలహాదారుడు శ్రీ ప్రేమ్ కిరీ పాల్ ప్రారంభించారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవికి సంజీవరెడ్డి సుముఖత

పెద్దల మాట శిరసావహించక తప్పదని ముఖ్యమంత్రి ప్రకటన

ఢిల్లీలో చర్చలు ముగించుకొని రాజధానికి రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 17: "కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించమని ఏ కాంగ్రెసువాదిని కోరినా అతను అంగీకరించి తీరవలసిందే. నాపేరు యోచించి కాంగ్రెసు ప్రతినిధులు నన్ను వుండమంటే నేనైనా వుండవలసిందే. నా అంతట నేను ఇది కావాలని ఆశించలేదు. సుప్పు ఈ పదవి అధిష్ఠించాలని కాంగ్రెసువారు కోరినప్పుడు నేను అవశ్యం శిరసావహించక తప్పదు." అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీనుంచి విమానంలో వచ్చాక కాంగ్రెసు అధ్యక్షులుగా మీరు వెడుతున్నారా అని పత్రికావిలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి నిన్న ప్రధాన మంత్రి నెహ్రూను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని రాష్ట్రములోని పరిస్థితిని ఎరుక పరచి వచ్చారు.

మీరు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక అవుతారనీ ఢిల్లీనుంచి ఒక వార్తాసంస్థ వార్త ఇచ్చింది గదా అని అడుగగా: అందులో ఇవ్వాళ్లు ఆంధ్ర పత్రికలో వస్తున్న వార్తయే అది- అందులో కొత్తలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలోని పరిస్థితిని అధిష్ఠాన వర్గమువారు గుర్తించారా అని అడుగగా ముఖ్యమంత్రి ఢిల్లీలోవారు అన్ని రాష్ట్రాల పరిస్థితిని గమనిస్తూనే వుంటారు. మనకు ఇక్కడి పరిస్థితి సన్నిహితముగా తెలిసే వారికి స్థూలముగా తెలుస్తూనే వుంటుంది' అన్నారు. ఆంధ్రగూడా భారతదేశంలో అంతర్భాగమేగదా అని బదులు చెప్పారు.

డిసెంబరు మొదటివారంలో ఢిల్లీలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి తాను మళ్ళీ ఢిల్లీ వెడుతున్నామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

మీ తిరువాతి ముఖ్యమంత్రిగా ఎవరు వుంటారన్న ప్రశ్నకు: "ఇంకా రెండు మాసాలు గడువు వుంది. ఇప్పటినుంచే ఊహాగానాలు ఎందుకు" అని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. ఊహాగానం పత్రికలలో ప్రారంభమైనదని అనగా ముఖ్యమంత్రి ఒక అరనిజను పేరు పత్రికల్లో పడితే ఆ పేర్లు పడినవారు అంతే తనుకూడా అవకాశము వుంటుందనుకుంటారు వాపము" అన్నారు.

ఇంతవరకు రెండు పేర్లే పడినవి అని ఒక విలేఖరి అనగా 'అది చాలదా బాబూ

ఎయిర్ కండిషన్ గదులలో
బస చెయ్యండి.
అంబిస్ కఫే
6, బ్రాడ్వే, మద్రాసు-1.
(o)
బార్బిటాన్‌లో ఎ. సి. గదులు. హ్యాండ్‌పు వసతితో కూడిన గదులు ఇన్ని హోటల్ ఇది ఒకటే.

డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చొని వుండే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్ పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homeopathic College, (AM) Jullundur City.

అలీ యిండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ ట్రేడ్ మార్కులకు, డిజైనులకు, పేటెంట్లకు, కాపీ రైట్లకు, లిమిటెడ్ కంపెనీ ఏర్పాట్లకు, ప్రకటనలు, యిన్సూరెన్సులకు సంప్రతించండి: ఎల్. ఆర్. స్వామి, 23, రాయపేట హైరోడ్డు, మద్రాసు-14. ఉత్తర ప్రత్యుత్తరములు యింగ్లీషులో వ్రాయబడెను.

చక్కని సలహా: మీ వ్యాపారం అభివృద్ధి చెందేందుకు యీ మహత్తర అవకాశమును విడువకండి. సలహాకు మమ్ము సంప్రదించండి. Ajanta Art Calendar Mfg. Co. P B. No. 255, 17, Godown Street, Madras-1.

శ్రీ బాలాజీయాత్రా స్పెషల్ సర్వీసు
25-1-60 తేదీ మద్రాసు నుండి 45 రోజులలో ఉత్తర దేశయాత్రి జరుపబడును. మహాశివరాత్రిరోజు కాశీలో గంగాస్నానము లభ్యమగును.
3వ క్లాసు టిక్కట్టు రెండు వేళల భోజనముతో రు. 250/-
దక్షిణ దేశయాత్రి తిరుపతినుండి 25 రోజులలో జరుపబడును. 3వ క్లాసు టిక్కట్టు రెండు వేళల భోజనము రు. 125/- మహాశివరాత్రి రోజు శ్రీశైలమునందు యుండునట్లు మరియొక ప్రోగ్రాం. హంపి, తుంగభద్రాడాం గోకర్ణము, మైసూరు, బెంగుళూరు తిరుపతితో చేర్చి రు. 100/- దక్షిణదేశయాత్రి, శ్రీశైలయాత్ర రెండుచేర్చి వచ్చువారలకు రు. 25/- తగ్గించబడును. పైయాత్రలకు వచ్చువారలకు రు. 50/- అడ్వాన్సుకట్టి సీటు రిజర్వు చేసుకొన వలయును. అన్ని వివరములకు:
శ్రీ కె. మునిరెడ్డి, ల్యాండ్ లార్డ్, 99-పార్థ వీధి, తిరుపతి. ఫోన్ నెం. 4.
గింతి: "బాలాజీ"

ఆధునిక సమూనాలో
అశోక్ ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ
కలకత్తా.
వారిచే తయారైన
అశోక్ కాంక్రీట్ వైబ్రేటర్స్
కావలసినవారు మాతో సంప్రదించండి.
సోల్ ఏజెంట్లు:
జే. బి. అద్వాని & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
లోన్ స్క్వేర్, బ్రాడ్వే, మద్రాసు-1.
& మట్టాంచెరి, కొచ్చిన్-2.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే టేబరింగు ఎస్టాబ్లిష్‌మెంట్లకు యీ క్రింది పరకుల సప్లయికి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పరకు నెం.	పరకు పేరు	నెలకు కొనవలసిన సుమారు పరకు	చెల్లించవలసిన బయానాసొమ్ము	కంట్రాక్టు కాల పరిమితి
1.	ఎండు మిరప కాయలు	1000 పీసెలు	రు. 450	1-12-59 నుండి 31-5-60 వరకు

(2) టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపవలెను. సదరు టెండరు ఫారము 1టికి రు. 5/-(అయిదురూపాయలు వంతున) నేరుగాగాని రెమిటెన్సు ద్వారాగాని యీ మొత్తం చెల్లింపబడుటకు కారణము తెలుపుచు, చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి చెల్లించి, క్రింది పంతకందారువారి ఆఫీసునుండి పొందవచ్చును.

(3) టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు. ఇవి 20-11-59 వ తేదీ పా॥ 3 గంటల తరువాతి అమ్మబడవు.

(4) బయానా సొమ్ము చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి రొకుముగాగాని మనియార్డరుద్వారాగాని 24-11-59 తేదీన పా॥ 3॥ గం॥ లకు మించకుండా చెల్లించవలెను.

(5) టెండర్లను 27-11-59 వ తేదిన పా॥ 3 గంటలలోగా దాఖలు చేయవలెను. వానివెంట ఒరిజినల్ లో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపర్చి పంపవలెను.

(6) తక్కువ టెండరునుగాని యే యితర టెండరునుగాని అంగీకరించుటకు అడ్మినిస్ట్రేషన్ వారు బద్ధులుగారు. మరియు యే టెండరునైన నిరాకరించుటకుగాని, అంగీకరించుటకుగాని తగిన కారణములు తెలుపు బాధ్యత కూడా బహింపరు. మరియు టెండర్లను భాగములుగాను, ఒకే అయిటమును ఒక కంట్రాక్టరుకంటె యెక్కువమందికి యిచ్చుటకు అధికారంకూడా రిజర్వు చేసికొనియున్నారు.

(7) ఇతర వివరములు క్రింది పంతకందారునుండి పొందవచ్చును.

మద్రాసు-3.
16-11-59.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

తుంగభద్రబోర్డు: ఇరిగేషన్ బ్రాంచి:

చిట్ టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్ నెం. II వారిచే బళ్ళారి కంటోన్మెంటుబట్టల తమ ఆఫీసువందు యీ క్రింది పనులకు వేరువేరుగా సీలు వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును.

పరుసు నెం.	పని పేరు	టెండర్లు దాఖలుకు ఆఖరు తేదీ	ఏ తేదీనుండి టెండరు ఫారములు లభించేది	టెండరు ఫారముల ఖరీదు (పన్నుతో)	బయానా సొమ్ము
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	మైలు 56-4-451 టు 57-4-451 వరకు హైలెవల్ కెనాల్ త్రివ్వుట	15-12-59	25-11-59 నుండి 14-12-59 వరకు	రు. వ॥పై 20-30	రు. 82500

1. టెండరు ఫారము: 'కె'-2. ఫారము.

2. పైన తెలిపిన తేదీలలో మ॥ 3 గంటలవరకు టెండర్లు దాఖలు చేసికొనబడును. ఆ రోజున పా॥ 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. అప్పుడు టెండర్లకు లేక వారి యేజెంట్లు హాజరు కావచ్చును.

3. టెండర్లు పెట్టదలచినవారు కంట్రాక్టు డాకుమెంటు చూడగోరిన యెడల, కాలము (4)లో తెలిపిన తేదీల మధ్య, ఆఫీసు పనిదినములలో ఉ॥ 10-30 నుండి పా॥ 5-30 వరకు యేదినమునందైనను బళ్ళారి కంటోన్మెంటులోని హైలెవల్ కెనాల్ డివిజన్ నెం. II, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో చూడవచ్చును.

4. టెండర్లు నిర్ణయించిన ఫారములో వుండవలెను. సదరు ఫారములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్ నెం. II, బళ్ళారి కంటోన్మెంటు, వారివద్ద లభించును. 5 వ కాలములో తెలిపిన మొత్తమును మణిఆర్డరుద్వారా ఎగ్జిక్యూటివ్ యింజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్ నెం. II, బళ్ళారి కంటోన్మెంటు, బళ్ళారివారికి పంపవలెను.

(పి. టి. మల్లారెడ్డి)
సూపరింటెండింగ్ యింజనీరు.
వ్యవసాయశాఖ, తుంగభద్రబోర్డు, తుంగభద్రడాం. పి.ఓ. (కరయ) హోస్పేట.

ప్రకటన
చిన్నగంజాం (గుంటూరుజిల్లా)లో ఆంధ్రపత్రిక, పవిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ అనురాధ వయ్యగారి శ్రీ వి. అదినారాయణగారిని మా న్యూస్ వెండరుగా నియమించితిమి.
మేనేజరు,
ఆంధ్రపత్రిక.

హోమియోపతి గైడు
(తెలుగులో)
రమారమి 500 పేజీలు: వెల రు. 6.50
గ్రంథకర్త:
లంక లక్ష్మీనరసింహారావు, బి. ఎ. హోమియోపతి పరికిలకు సిలబస్ ప్రకారము అనేక ఉత్తమ గ్రంథములందలి విషయములు సులభ్యగాహ్యమగునట్లు ఇందు వ్రాయబడినది.
కాపీలకు:
ఎల్. సూర్యనారాయణరావు బి. ఎ. రామారావుపేట, కాకినాడ, తూ. గో. జి.

అమ్మకము

ఈ క్రింది సామగ్రికొనుటకు 1959 డిసెంబరు గి వ తేదీ వరకు కొటేషనులు కోరబడుచున్నవి.

* జి. ఐ. ఫిట్టింగులు
* ఎలెక్ట్రిక్ వైరులు, కేబిల్సు, ఫిట్టింగులు
* శానిటరీ ఫిట్టింగులు
* లిఫ్ట్ డివైసెస్ చెయిన్ పుల్లీ బ్లాకులు క్రాబ్ వెంచీలు వగైరాలు.

ఇందులో ఆసక్తి కలవారు, సామగ్రి పూర్తి వివరములు, వాని పరిమాణములు ఆఫీసునుండి తెలిసికొనవచ్చును. వీనిని ఆఫీసు పని దినములలో ఉదయం 7.30 నుండి 11.30 గంటలవరకు మధ్యాహ్నం 1-00 నుండి సాయంత్రం 5 గంటల వరకు తనిఖీ చేసికొనవచ్చును.
ఫెరో అలాయిస్ కార్పొరేషన్ లిమి॥
శ్రీరామనగర్ (గరివిడి R. S.)
కోడూరు మైన్సు పోస్టు, శ్రీకాకుళంజిల్లా.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 31

మార్చుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విశాఖపట్నం, అదిలాబాద్ కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో గల ఏజెన్సీప్రాంతములయందలి ఆఫీసులోని మినిస్టీరియల్ సర్వీసు ఉద్యోగములందు నియమింపబడుటకు ఆంధ్ర ప్రాంతంలో ఆదిమనివాస తెగలకు చెందిన అభ్యర్థులను, తెలంగాణా ప్రాంతములలో షెడ్యూల్డు తెగలకుచెందిన అభ్యర్థులను, నియమించు విషయమై,

పైన తెలిపిన ఉద్యోగములకు ఆంధ్ర జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతములకు - ఆదిమనివాస తెగలకు చెందిన అభ్యర్థులనుండియు, తెలంగాణా జిల్లాలకుచెందిన ఏజెన్సీ ప్రాంతములకు-షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులనుండియు దరఖాస్తులు యిందువెంట కోరడమైనది. విద్యార్థులలో ప్రత్యేక తెగ్గింపులు చూపబడును. రిక్రూటుమెంటు వ్రాతమూలకమైన పరీక్షగాని ముఖాముఖి పరీక్షగాని లేకుండా చేయబడును.

2. ఆదిమనివాస తెగలకు న్నూ, నిమ్న జాతులకున్నూ చెందిన స్త్రీలు కూడా యీ ఉద్యోగములకు దరఖాస్తు చేయవచ్చును.

3. ప్రభుత్వ తాత్కాలికోద్యోగస్థులు, యుద్ధములో పనిచేసిన అభ్యర్థులు (వి. ఎస్. ఎ.లో పనిచేసినవారితో సహా) బర్మా ప్రభుత్వ మాజీ ఉద్యోగులు, జిల్లా రక్షణశాఖనుండి తగ్గింపబడిన సివిలియన్ ఉద్యోగులు, పై జిల్లాల తాలూకు ఆదిమనివాస తెగలకుగాని, లేక షెడ్యూల్డు తెగలకుగాని చెందియున్న యెడల అట్టివారికి వయస్సులో కొంతి తగ్గింపుచూపబడును. మరియు పైన తెలిపిన ఆదిమనివాస తెగలకు లేదా షెడ్యూల్డు తెగలకు చెందియుంటూ, సైనికదళము నుండి గాని, నౌకాదళము నుండి గాని, విడుదలచేయబడియుండిన యెడల అట్టివారికిన్ని వయస్సులోను, విద్యార్థులలోను కొన్ని తగ్గింపులు చూపబడును.

కమీషన్ ఆఫీసులో దరఖాస్తుదారులు చేసికొనుటకు ఆఖరు తేదీ 15-12-1959. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు కావలసినవారు, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు, వారికి వ్రాతమూలకముగా ఉద్యోగవివరములు స్పష్టముగా తెలియపరుస్తూ, స్వంత అడ్రస్సు తగినంత పోస్టుస్టాంపులు గల కవరు జతపరుస్తూ, వ్రాసి పొందవచ్చును. స్వంత అడ్రసు, పోస్టు స్టాంపులు గల కవరు జతపరిచి పంపని దరఖాస్తులు గమనింపబడవు.

మరా: స్వంత అడ్రసుగల కవరు నిడుపుగానుండి, 15 నయాపైసల విలువ గల పోస్టేజి స్టాంపులు అంటించినదిగా యుండవలెను.

రెడ్డి అండ్ కో.
స్థాపితము 1920
రిజిస్టర్డు
శ్రీకృష్ణాశ్రమము
గణేపాలపురం H.O
తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడి, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగుసలహా ఉచితం

శ్రీడారంగం

సెమిఫైనల్‌కు హైదరాబాద్ చేరిక

డి.సి.ఎమ్. ఫుట్‌బాల్ పోటీల్లో అంబాలా జట్టుపై గెలుపు

న్యూఢిల్లీ, నవంబరు 16: ఢిల్లీ క్లాత్ మిల్స్ ఫుట్ బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్ రౌండులో నేడు హైదరాబాదు సెంట్రల్ పోలీస్ జట్టు 3-1 గోల్సుతో అంబాలా హీరోస్‌ను ఓడించినది.

ప్రథమార్థంలో 15 వ నిమిషంలో దొరైస్వామి 'పాస్' అందుకొని హైదరాబాదు లెఫ్ట్ అవుటు అబ్దుల్లా ఎగురుటి పక్షంవారు ఇదరిని సుఖంగా తప్పించుకొని చక్కగా గోలు చేశారు.

ఉత్తరార్థంలో అధిక కాలం అంబాలా హీరోస్ జట్టు పై చేయిగా ఉన్నది. అంబాలా తరఫున లెఫ్ట్ హాఫ్ కల్రా ఒక గోలు చేశారు. అంబాలా ఫార్వర్డ్సు దాడులు నిరోధించడానికి హైదరాబాదు ఆటగాళ్ళు చాలా శ్రమించవలసి వచ్చినది. పరిస్థితి ఈలా ఉన్నప్పటికీ సాతే (సీనియర్) 29 వ నిమిషంలో విశేషమైన నైపుణ్యంతో వరుసగా రెండు గోల్సు చేసి హైదరాబాదు పోలీసులకు విజయం చేకూర్చినారు.

మహమ్మడన్స్ ఓటమి

క్వార్టర్ ఫైనల్ రౌండులో నిన్న భారత విమానబలంజటు 2-1 గోల్సుతో కలకత్తా మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ (క్రిందటి ఎడాది ఛాంపియన్ షిప్ గలిచినది) ను ఓడించినది. విమానబలం తరఫున రైట్ అవుటు విలియమ్స్ రెండు గోల్సు చేశారు.

మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు) జట్టు 2-0 గోల్సుతో కలకత్తా తూర్పు రైల్వేను ఓడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నది.

మూడవ రౌండులో ఎ. ఎస్. సి. కేంద్రం (ఉత్తరం) జట్టు 2-0 గోల్సుతో ఢిల్లీ పాఠశాలల జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్స్ చేరుకొన్నది. ఈ జట్లకు పోటీ జరగడం ఇది రెండవసారి.

బెంగుళూరు రైల్వే జట్టు విజయం

బొంబాయి, నవంబరు 16: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు దక్షిణరైల్వే ఇన్‌స్టిట్యూట్ (బెంగుళూరు) జట్టు 3-0 గోల్సుతో కొజికోడ్ జిల్లా ఫుట్ బాల్ సంఘాన్ని ఓడించినది. రైల్వేజట్టు పక్షాన పుష్పరాజ్ రెండుగోల్సు, రమా ఒకగోలు చేశారు.

నిన్న మొదటి రౌండులో పశ్చిమ రైల్వే స్పోర్ట్స్ క్లబ్ (బొంబాయి) జట్టు 4-1 గోల్సుతో మహారాష్ట్ర ఎ. సి. (గౌహతి) జట్టును ఓడించి రెండవ రౌండు చేరుకొన్నది.

రన్‌జీట్రోఫీ క్రికెట్

కేరళపై 9 వికెట్లతేడాతో మద్రాసు గెలుపు

కోయంబుత్తూరు, నవంబరు 16: రన్‌జీట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు దక్షిణ మండలం పోటీలో నేడు ఇక్కడి మద్రాసుజట్టు తొమ్మిదివికెట్లు తేడాతో కేరళను ఓడించి తొమ్మిది పాయింట్లు సంపాదించినది.

స్కోరు వివరాలు: కేరళ మొదటి ఇన్నింగ్సు-196 (బాలన్ సండిట్ 39, రవి ఆచన 57; కుమార్ 79 పరుగులకు అయిదు).

మద్రాసు మొదటి ఇన్నింగ్సు 408 (జె. సి. పటేల్ 61. కృష్ణమూర్తి 61, కృపాల్ సింగ్ 107; గోపీనాథ్ 78; భాస్కర్ 88 పరుగులకు అయిదు)

కేరళ రెండవ ఇన్నింగ్సు-273 (దేవరాజ్ 82, బాలన్ సండిట్ 69, గోవిందర్ 30 నాట్ అవుటు కుమార్ 95 పరుగులకు ఎదు) మద్రాసు రెండవ ఇన్నింగ్సు-ఒక వికెట్ కు 67.

ఆసియాకప్ ఫుట్‌బాల్

కలకత్తా, నవంబరు 16: ఆసియాకప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు పశ్చిమ మండలం పోటీలు డిసెంబరు 5 వ తేదీ నుంచి ఎర్నాకుళంలో జరుగుతవి. 'రిటర్న్ లీగ్' పద్ధతిపై జరిగే ఈ పోటీల కార్యక్రమాన్ని అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పంకజ్ గుప్తా ప్రకటించారు.

ఆ పోటీల కార్యక్రమం ఇది: డిసెంబరు 5—పర్షియా, ఇజ్రేల్ జట్లకు; 6—భారత పాకిస్తానులకు; 7—పర్షియా, పాకిస్తానులకు; 8—పర్షియా, భారత జేశాలకు; 9—ఇజ్రేల్ పాకిస్తానులకు; 10—ఇజ్రేల్, భారత జేశాలకు; (11 వ పోటీ లేదు); 12—భారత, పాకిస్తానులకు; 13-ఇజ్రేల్ పర్షియాలకు; 14-పాకిస్తాన్ పర్షియాలకు; 15-ఇజ్రేల్, భారత జేశాలకు; 16-పాకిస్తాన్, ఇజ్రేల్ జేశాలకు; 17-పర్షియా, భారత జేశాలకు.

దేశసమగ్రత కాపాడ్డానికి సకల చర్యలూ తీసుకొంటున్నాం

భీతాహం అవసరంలేదని పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీలో ప్రధానమంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 17: సరిహద్దు పరిస్థితి విషయంలో భీతాహం చెందవలసిన అవసరం ఏమీలేదని, దేశసమగ్రతను కాపాడటానికి ప్రభుత్వం చేయవలసిందంతా చేస్తున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ గత రాత్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో గట్టిగా చెప్పినట్లు తెలిసింది.

దాదాపు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ రఘువీర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను సరిహద్దుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవలసిందుకు తీవ్రంగా విమర్శించినట్లు తెలిసింది. శ్రీ ఫిరోజ్ గాంధి శ్రీ మీనన్‌ను సమర్థిస్తూ మాట్లాడారట. శ్రీ కృష్ణమీనన్ సమావేశానికి హాజరైనారు కాని, చర్చలలో పాల్గొనలేదట.

డాక్టర్ రఘువీర చైనావారి దురాక్రమణ దుర్భరితంను గురించి విస్తారంగా మాట్లాడి, ప్రభుత్వం మరింత వాస్తవికమైన రక్షణ విధానాన్ని అనుసరించాలని అన్నారట. పంచవర్ష ప్రణాళికలను అమలు జరపటం ప్రస్తుతానికి ఆపివేసి, ఆ డబ్బుతో దళరక్షణలను పెంపొందించాలని ఆయన పదేపదే కోరారట.

రక్షణ మంత్రి ఈ పేక్షోధోరణి వహించారని, హిమాలయ సరిహద్దులను కాపాడటానికి అవసరమైన చర్యలను తీసుకోలేక పోయారని డాక్టర్ రఘువీర విమర్శించారట.

రక్షణ మంత్రి ప్రభుత్వ విధానాలనే అనుసరించారుగాని ఆయన స్వంత విధానాన్ని కొందని శ్రీ ఫిరోజ్ గాంధి అన్నట్లు తెలిసింది.

పార్టీరాజ్య సమితిలో టెలెట్టుపై జరిగిన చర్చలో శ్రీ మీనన్ వెల్లడించినకొన్ని అభిప్రాయాలు దేశంలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగా లేవని కూడా డాక్టర్ రఘువీర తిప్పిపట్టారట. దానిపై, సమితిలో ఆయన వెల్లడించినవి ప్రభుత్వ అభిప్రాయాలే గాని శ్రీమీనన్ స్వంతఅభిప్రాయాలు కావనీ, కనుక ఆయనను విమర్శించటంలో అర్థం లేదనీ శ్రీ ఫిరోజ్ గాంధి అన్నారట. శ్రీ మీనన్ మీద దండెత్తిగోరే వారికి ప్రధాని మీదా, యావత్తు మంత్రి మండలిమీదా దండెత్తేసమ్ములు వుండాలని కూడా శ్రీ గాంధి అన్నట్లు తెలిసింది.

ప్రధానమంత్రి చర్చను ముగిస్తూ, మంత్రులు అనుసరించే ప్రభుత్వ విధానాలేనని అన్నారట. ఆర్థికమంత్రి గానీ, రక్షణ మంత్రి గానీ తమను సంప్రతించకుండా ఏ ముఖ్యనిర్ణయమూ చేయరనీ కనుక తాము వారి తీర్పుపై పూర్తి బాధ్యతను వహిస్తారనీ శ్రీ నెహ్రూ అన్నారట.

అంతకుముందు మాట్లాడిన పదిమంది సభ్యులలో అంతా కూడా చైనా పెద్ద ముట్టడికి దిగోట్లయితే ఎదుర్కొనటానికి సరిహద్దు రక్షణలను బలం చేసుకోవలసిన అవసరతను నొక్కి చెప్పారట.

ఆ పని జరుగుతోందని శ్రీ నెహ్రూ అన్నారట. రక్షణ సంస్థలు సంతృప్తికరంగా పని చేయటంలేదనే విమర్శ సరైనదనీ, స్వాతంత్ర్యం రాకముందు పరిస్థితి అట్లా వుండేదనీ కొనీ, ఇప్పుడు బాగా తృప్తికరంగా వున్నదనీ కూడా శ్రీ నెహ్రూ అన్నట్లు తెలిసింది.

పంచవర్ష ప్రణాళికలను ఆపివేయాలనటం అర్థరహితమనీ వీతావతా ఒక దేశంయొక్క రక్షణకి దాని పారిశ్రామికాభివృద్ధిపైనే ఆధారపడి వుంటుందనీ, ఇటువంటి విషయాలలో నిష్పాక్షిక దృష్టి అవసరమనీ శ్రీ నెహ్రూ అన్నట్లు తెలిసింది.

భూటాన్‌మీదగాని, సిక్కింమీదగానీ దండయాత్ర జరిగితే భారతదేశంమీద జరిగినట్లే ఎంచుతాననీ, నిష్పాక్షిక వైఖరికి విదాన్ని విడనాడేదనీ, ఇతరుల సహాయంకోరే మన స్థితిని మంచిదికాదనీ కూడా శ్రీ నెహ్రూ అన్నారట.

ప్రారంభంలో సభ్యులు శ్రీ నెహ్రూకు జన్మదినాభినందనలు తెలిపారనీ చీఫ్ విప్ శ్రీ ఎస్. ఎన్. సిన్హా శ్రీ నెహ్రూకు పూలహారం వేశారనీ తెలిసింది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబరు 16: డిసెంబరు నాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	33.26
ముగింపు ధర	33.17

ఆకాశవాణి

గురువారం, నవంబరు 19

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 క్లారినెట్ (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠము.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1 స్త్రీలకు (ఉర్దూ) 1 30 జైనుల్ అబేదిన్: ఘజల్ 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2 20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన 3-15 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే.)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాటీ శ్రోతలకు 7 తె. వా. 7-15 ఘజల్ 7-30 ప్రసంగం 7-45 రాగం, తానం, పల్లవి 8-30 (ఢిల్లీనుంచి రిలే) 8-40 విరామ సంగీతం 8-45 ఆంగ్ల ప్రసంగం 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.
(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1 మారాళ్ళ కేశవరావు వయొలిన్ 1-30 ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 మారాళ్ళ కేశవరావు: వయొలిన్ 2-40 వాతావరణ సూచన 2-45 ఎ వలె.
(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. రాలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 లలిత సంగీత్ 9.30 ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని 7-0 తె. వా. 7-15 మేక్ హులిన్: క్లారినెట్ 7-45 సంగీతశిక్షణ 8-0 ఆంగ్ల వా. 8-15 హిందీ వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1-0 మేక్ హులిన్: క్లారినెట్ 1-30 గాత్ర సంగీతం 1-50 తె. వా. 2-30 వయొలిన్ 2-40 వాతావరణ సూచన 2-45 ఎ వలె.
(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. రాలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 లలిత సంగీత్ 9.30 ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319 1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిప్పాడల్ గళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తె. వా. 7-30 రాజాంబైద్యనాథన్ 8 మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 మహిళామండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. కె. కన్నయ్య: నాదస్వరం 6-05 ప్రాంతీయ వెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 తె. వా. 7-30 ప్రసంగము (తమిళము) 7-40 వాద్య సంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 ఢిల్లీనుంచి రిలే 8-40 వాద్య సంగీతం 8 45 సంగీతమాల 9 రంగనాయకి: వీణ 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (తమిళము) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6 55 (ఎ) వలె 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 (ఎ) వలె 8 ఆం. వా.
(211.3. 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 (ఎ) వలె 1 కదంబం 1 30 ఆం. వా. 1-40 గీతమంజరి 1.50 తె. వా. 2 లలిత సంగీతం 2-10 (ఎ) వలె.
(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5.30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 (ఎ) వలె 6-15 కమలా గోఖలే 7 తె. వా. 7-15 వీణ, వేణువు 7-45 (ఎ) వలె 8-30 శ్రోతలు కోరినపాటలు 9 ఆం. వా. 9 15 ఆంగ్ల ప్రసంగం: 9-25 వాద్యసంగీతం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-0 తె. వా. 7 15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 6.30 ఢిల్లీనుంచి రిలే 6-40 గాత్రసంగీతం 9-0 ఆంగ్ల వా. 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు

హైదరాబాదు, నవంబరు 17: (శ్రీ కోట్రాయి వీరయ్యగుప్త, ఉపాధ్యక్షుడు, హైదరాబాదు.)

1 పన్నీలియ్యం	65.00/88.00
2 కోడుంటియ్యం	58/59 00
3 అక్కు బుబ్బియ్యం	62.00/63.00
4 19 నంబరు లియ్యం	59.00/62.50
5 గొట్టెలియ్యం	55/56
11 తెల్లజొన్నలు	51.50/52.00
12 దపాతిజొన్నలు	—
13 పచ్చజొన్నలు	38 19
14 పసుపు	100/180
18 మినుములు	48.50/52.37
20 శనగలు	41/45.00
22 శెల్లకు	64.00/74
23 మిర్చి	180/279
24 చింతపండు	173/205
25 ఉల్లిగడ్డ	18./25.50
26 గోధుమలు	85/93.00
27 ఎర్రగోధుమలు	—
28 నక్క గోధుమలు	81/82
29 కుసుమలు	54/55.00
30 నువ్వులు	95/105.00
31 ఇలాతిపలుకు చిన్నది	58/60.00
32 ఇలాతిపలుకు పెద్దదపల్లా	1 8 97
33 ఆముదాలు	—
34 పత్తిగింజలు	37/43
35 నూలు 12 శేర్లు	16.25
36 పెద్దకందిపప్పు	85/98.00
37 చిన్నకందిపప్పు	75/86.00
38 మినపప్పు	72/74.00
39 పెసరపప్పు	70.00/74
40 శనగపప్పు	51.00/55
41 పిరికనపప్పు	79/80
42 లంకపప్పు	55/56.50
43 నేనియాలు	150.00/172.50
44 ఇలాతికాయ	54.00/63.50

బంగారు మార్కెట్

హైదరాబాదు, నవంబరు 17: శ్రీ పమిడ్రాల రాఘులు గారి చంద్రయ్య, పండితుడు బంగారంవర్తకులు, సిద్దియాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెంబరు

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జిప్సా

బాలామృతం మరియు గ్రైప్ వాటర్

ఇప్పుడే వెలువడింది!

ఆంధ్రప్రదేశ్‌లో

'శిక్షణా సౌకర్యాలను తెలిపే పుస్తకం'

ఇందులో శిక్షణా సంస్థలు, అక్కడుగల కోర్సులు, చేరటాని కనుసరించవలసిన అర్హతలు వగైరాలపై విలువయిన సమాచారం వున్నది. ఉద్యోగ నిర్ణయానికి తల్లిదండ్రులకు, విద్యార్థులకు కూడా ఇది ముఖ్యమే.

ప్రతులను స్వయంగా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని
ఏ ఉద్యోగ సాధక కేంద్రం
నుంచి అయినా పొందవచ్చును.

'వెల': ప్రతి ఒకటికి రూ. 2

అరవింద్
శ్రేష్టమైన వస్త్రములు
పర్కింగులు
పాప్లిన్‌లు
కొటింగులు,
పలు రంగుల ప్రింటులు
బుటాలు

SANFORIZED
REGISTERED TRADE MARK
OF CLUETT PEABODY & CO. INC. U.S.A.

అరవింద్ మిల్స్ లిమిటెడ్.
అహమదాబాద్ - 2

"సాన్‌ఫరైజ్‌డ్" క్లెయిమ్‌కు రిజిస్టర్డ్ యూసగి.



నల్లగొండ పట్టణంలో మంచినీరు రిజర్వాయర్ నిర్మాణానికి ఈ 13 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కీ. శం. సంజీవ రెడ్డి శంకుస్థాపన జరిపారు.

బందీలను వేధించి ప్రశ్నలు వేయడం శోచనీయం

చైనావారి చర్యపై నెహ్రూ విమర్శ

సరిహద్దులలో గూఢచారులను జాగ్రత్తగా కనిపెడుతుండాలని కృపలానీ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 16: ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ, అక్టోబరు 21-వ తేదీన లడక్‌లో చైనా సైనికులు బందీలు చేసిన భారత పోలీసులను తమకు కావలసిన ప్రకటనలు పొందడానికి ప్రశ్నలు అడగడం, అందులోను ఈతరహా బందీలను ఇలా చేయడం శోచనీయమని అన్నారు.

చైనా-భారత సరిహద్దు వివాదాన్ని గురించి చర్చించాలని ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ తెచ్చిన వినాయ తీర్మానంపై ప్రధాని శ్రీ నెహ్రూ మాట్లాడుతూ లడక్ హద్దులో జరిగిన సంఘటనలో తొమ్మిది మంది భారత గస్తీపోలీసులు మరణించడం, పరిమందిని చైనా సైనికులు బందీలుగా చేయడాన్ని గురించి వివరించారు. వీరు కాక శ్రీ మకన్‌లాల్ అనే గస్తీపోలీసు అతీగతీ తెలియకుండా వుండని అన్నారు. ఈ సంఘటన వార్త భారత ప్రజానీకానికి ఆగ్రహాన్ని ఆవేశాన్ని ఆందోళనను కలిగించిందని చెప్పారు.

ఈ సంఘటన ఎలా జరిగిందనే విషయంలో మనం చెబుతున్నదానికి చైనా ప్రభుత్వం చెబుతున్నదానికి వ్యత్యాసం కలదని. ఈ విషయం పై సుదీర్ఘమైన లేఖను చైనా ప్రభుత్వానికి పంపించామని వివరించారు.

ఈ సంఘటనను గురించి ముందుగా వచ్చిన వార్తలవల్ల ఈ గస్తీపోలీసు దళానికి కేంద్ర పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ కరంసింగ్ నుదణించాడని భావించవలసి వచ్చిందని కొని చివరకు ఈయన చైనావారిదగ్గర బందీగా వున్నాడని హఠాత్తుగా తెలిసిందన్నారు. ఆయన చలిపుళ్లతో బాధపడుతున్నాడని, త్వరలోనే ఆయనను విడిచిపెడతామని ప్రభుత్వానికి చేరగలదని కూడా తెలియజేశారు.

చైనావారు బందీచేసిన భారత పోలీసులను నిర్బంధించేసి, ప్రశ్నలు అడిగి ప్రకటనలు రాబట్టారనే వార్తల సంగతి ఏమిటని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ అడిగిన ప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూ ఇలా సమాధానం చెప్పారు:-

"భారత పోలీసులలో కొందరినుంచి తీసుకొన్న ప్రకటనలు వచ్చినట్టు చైనా ప్రభుత్వం చెబుతున్నది. అంటే బందీలు చేసినవారిని ప్రశ్నలు అడిగి, వత్తిడి చేశారన్నమాట. ఈ ప్రకటనల వివరాలు భారతి ప్రభుత్వానికి తెలియవు. హాంకాంగ్ పత్రికలలో కొంత ప్రచారం వచ్చింది. ఈ రకం బందీలను ఇలా ప్రశ్నలతో వేధించడమనేది శోచనీయమైన పద్ధతి అని నేను పేరుగా చెప్పవలసియుంటేగు. నిన్నను ఢిల్లీలోని మన పోలీసులనుంచి, అందులోను శ్రీ కరంసింగ్ నుంచి పూర్తి సమాచారంకోసం ఎదురు చూస్తున్నాం. మనవారినుంచి నివేదిక వచ్చేవరకు సభవారు ఓపిక పట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జి. గోరే. (ప్రజాసోషలిస్టు) శ్రీ కరంసింగ్ పజీవుని, ఆయనను చైనావారు ప్రశ్నలు అడిగారని, చైనావారు ఫిరంగులను ఉపయోగించలేదని డాక్టరీ బాలిక ముందుగా ప్రకటించారు. మీతో కూడా ఆ విషయాలు చెప్పారా?

శ్రీ నెహ్రూ: అవును ఈ ప్రకటన చైనా ప్రభుత్వం తరఫున జరిగింది. వారు చెప్పగా డాక్టరీ బాలిక విన్నారు. ఆయన కలుసుకున్న అయిదు లేదా పది నిముషాలుమాత్రమే నేను మాట్లాడాను.

శ్రీ గోరే: డాక్టరీ బాలిక ఏ హోదాలో చైనా వెళ్లారండి.

శ్రీ నెహ్రూ: వ్యక్తిగతమైన హోదాలో వెళ్లారు. ఆయనను, ఈ సభలోని కొందరు సభ్యులను కూడా చైనా ప్రభుత్వం తన పబ్లిక్-సంబంధాలకు రమ్మని ఆహ్వానించింది. అనేక కారణాలవల్ల డాక్టరీ బాలిక అప్పుడు వెళ్లలేదు. కొన్ని వారాలతరువాత వ్యక్తిగతమైన హోదాలో వెళ్లారు. ఆయన ప్రముఖ వ్యక్తి. అదేగా ఆయన పట్ల చైనావారు అభిమానం వుంది.

శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ-లోంగ్జూ పరిసరాలలో చైనావారితో ఏర్పాట్లు బిరిబిగా సాగుతున్నవని. మందుగుండు గనులు అమరుస్తున్నారని ప్రభుత్వానికి తెలియవచ్చిందా?

శ్రీ నెహ్రూ-అలాంటి సమాచారం ప్రభుత్వానికి రాలేదు. పత్రికల వార్తలను నేను పూర్తిగా నమ్మను. చైనావారు కొంపేసివున్నచోట ఏమి జరగుతున్నదీ తెలుసుకోవడం, చెప్పడం కష్టం. కాగా పార్శ్వమైనవారితరఫున తెలుసుకోగలిగింది తెలుసుకున్నాం.

ఆచార్య కృపలానీ తనవిరామతీర్మానాన్ని సభలో ప్రతిపాదిస్తూ అక్టోబరు 21 వ తేదీన చైనావారు దాదాపుగా భారతి ప్రాంతాలను ఆక్రమించి, దాని ప్రాదేశిక సమైక్యతను, పార్శ్వభౌమాధికారాన్ని ఉల్లంఘించారని, వారిని అరికట్టడానికి తగిన చర్యలను భారత ప్రభుత్వం తీసుకోవలసిపోయిందాన్ని దగ్గవారు గమనించి, చర్చించాలన్నారు. ప్రాదేశిక సమైక్యతను ప్రభుత్వం కాపాడలేకపోయినందున, ప్రజలలో దేశభక్తిని, సరిహద్దురక్షణపట్ల అందోళనను అణచివేయడానికి హేచ్చరికలన్నారు.

కమ్యూనిస్టుల ప్రచారం

తాను సరిహద్దు ప్రాంతాలలో పర్యటించివచ్చిన సంగతి ఆచార్య కృపలానీ సభివారికి ఉదాహరిస్తూ ఏమి జరుగుతుందో అనేభియం సరిహద్దు ప్రజలలో కలదన్నారు. దురాక్రమణ నివారణకు ప్రభుత్వంనుంచి గట్టిచర్యలు ఏర్పాట్లులేవని భావిస్తున్నారన్నారు. కాలింపాంగ్ ప్రాంతపు గ్రామాలలో చైనావారు ఈ మధ్యనను పురాతన వస్తువు చిక్కయశాలలు విరివిగా సేకరిస్తారని, వానిని కొనగలశక్తి ఆ గ్రామవాసులకు లేదని, చివరకు విదేశీయులకూడా అక్కడకుపరారని అన్నారు ఇకకమ్యూనిస్టు పార్టీ నాయకులు చైనాపాలనలోని లాభాలనుగురించి అక్కడ అదేపనిగా ప్రచారం చేస్తున్నారని, ఇది అక్కడవారిని మరింత కలవరపెడుతున్నదంటూ వెంటనే ఇలాంటి చర్యలన్నింటికి అక్కడ స్వస్తి చెప్పించాలని కోరారు.

చివరకు సరిహద్దు సమస్యలను సమర్థంగా సభివారు చర్చించాలని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఏదో ఒక అంశాన్ని గురించిమాత్రమే చర్చించడం తగదని వివరించారు. చివరకు నవంబరు 25 వ తేదీ సర్వులు జరగాలని సభాపతి నిర్ణయించారు.

సంగంలో 12 ఏళ్ల బాలుని మునక

కార్తీక స్నానాల సందర్భమున దుస్సంఘటన

హైదరాబాద్, నవంబరు 16:— ఇక్కడికి అయిదు మైళ్లలోని సంగం వద్ద ప్రమాదవశాత్తు సంగ్రెడెంకు విళ్లి బాలుడు ప్రవాహానికి కొట్టుకొనిపోయాడు.

కార్తీక పౌర్ణమి స్నానాలకని వందలాది జనం సంగం చేరారు. ఈ పిల్లవాడు తీమించివలోతుకు వళ్లి సంగమ ప్రవాహానికి కొట్టుకొనిపోయాడు. చాలాసేపు గాలించిన మీదట పిల్లవాడి శవం దొంకగా దానిని బంధువులకు అప్పగించారు. మామూలు ప్రకారం పంచనామా జరిగింది.

బ్రిటిష్ ఎన్నికలో పత్రికల ధోరణి

శ్రీ హెచ్. సి. హెడా వివరణ

హైదరాబాద్, నవంబరు 15: ఇటీవల బ్రిటన్‌లో జరిగిన ఎన్నికలలో పత్రికలు, టెలివిజన్‌లు వహించిన ప్రధానపాత్రతూర్చి కాంగ్రెసు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ హరిశ్చంద్ర హెడా ఇటీవల ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితలు ఏర్పాటుచేసిన సభలో వివరించారు.

బ్రిటిష్ ప్రభుత్వంవారి ఆహ్వానంపై ఎన్నికలను పరిశీలించుటకు శ్రీ హెడా ఇంగ్లండువెళ్ళి వచ్చారు. వీరు త్వరలోనే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికు తమ పరిశీలనాని వేదికను సమర్పిస్తారు.

ఎన్నికలలో మొత్తంమీద బ్రిటిష్ పత్రికలు సాంప్రదాయ పద్ధతిలో ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాయి అని శ్రీ హెడా అన్నారు.

"బ్రిటిష్ పత్రికలు ఎన్నికల సందర్భమున సమభావంతో నిగ్రహంతో వ్యవహరించాయి. రాజకీయ పక్షాలను బలపరచటంలో బ్రిటిష్ పత్రికలు భారతి దేశంలోవలెనే వామపక్షముల కంటే మితవాది పక్షాలనే బలపరచాయి అని శ్రీ హెడా చెప్పారు.

ప్రశ్నలకు సమాధానం ఇస్తూ బ్రిటన్‌లో అభ్యర్థులు ఓటర్లను తీసుకొని వెళ్లటకు వాహనాలను ఉపయోగించవచ్చునని, ప్రతిపార్టీ సంవత్సరం నియోజకవర్గాలలో ప్రచారం కోసం పెద్ద పెద్ద మొత్తాలు ఖర్చుచేస్తూ వుంటాయనీ అంగువలన ఎన్నికలు వచ్చినప్పుడు అభ్యర్థులకు ఖర్చు చాలా తక్కువగా వుంటుందని శ్రీ హెడా అన్నారు.

అల్లాదుర్గ దగ్గర జీపు ప్రమాదం

ఒకని మృతి: 5 గురికి గాయాలు

హైదరాబాద్, నవంబరు 15:— జోగిపేట తాలూకా, అల్లాదుర్గాదగ్గర జీపుకారు పైర్లు అకస్మాత్తుగా పగిలి నందున అందులో ప్రయాణం చేసున్న సార్ పంచ్ శ్రీరాంరెడ్డి చనిపోయాడు. మరో అయిదుగురు కాంగ్రెసువారికి గాయాలు తగిలాయి.

వాన్‌బ్లాక్ ఏరియా ఎన్నికల అభ్యర్థి అయిన శ్రీ కిషన్‌రెడ్డిని బలపరిచేనిమిత్తం వీరు జీపులో వెడుతూ వుండగా ఈ ప్రమాదం సంభవించింది.

లారీకింద నలుగురు బిడ్డల తల్లి మృతి

తిరుత్తనిలో దుస్సంఘటన

తిరుత్తని, నవంబరు 18: తిరుత్తని స్టూ ఆర్ ఫీట బజారు వీధిలో తివయి ంటి ఖుదు నలుగురు బిడ్డలతల్లి ముత్తమ్మ (వయసు 28 సంవత్సరాలు) మొన్న మోటారు లారీకింద బడివడి, భాగా దెబ్బలు తగిలినవి. ప్రభుత్వ వైద్యాలయంలో చేర్చి చికిత్సచేశారు. కానీ నిన్న మరణించింది. స్థానిక పోలీసులు ఈ ప్రమాదాన్ని గురించి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)



బైరన్ జాక్సన్

డీప్‌వెల్ టర్బైన్ పంపులను

హిందూ దేశములో ఇప్పుడు తయారు

చేయుచున్నారని తెల్పుటకు సంతసించుచున్నారు

ప్రథమముగా డీప్‌వెల్ టర్బైన్ పంపులను తయారుచేసిన బైరన్ జాక్సన్ కంపెనీ, అమెరికా వారు ఇప్పుడువారి సాంకేతిక అనుభవమును, పాధనసంపత్తిని, రస్టన్ అండ్ హరన్స్‌బీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారముతో జతజేసి నూటికి నూరు పాళ్ల ఆదిలో తయారు చేసిన వాటి రకమునకు శ్రేష్ఠతకు ఎంత మాత్రము తీసిపోని బి. జె పంపులను పూర్తిగా హిందూ దేశములో తయారు చేయుచున్నారు..

Sold & Serviced by GREAVES

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెని లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • న్యూ ఢిల్లీ • మద్రాసు • అహమ్మదాబాదు
బెంగుళూరు • కోయంబత్తూరు • కాన్పూరు • రాంచి

GC/59-15.TE

మీ బసులు అమూల్య భారాలను మోస్తాయి...

అమూల్యమైన మానవ భారాలతో మీ బస్సులు గ్రామాలలో దుమ్ములేచే ఎగుడుదిగుడు రోడ్లమీద ఇరుకుగా ఉండే క్రిక్కిరిసిన పట్టణపు వీధులలోను తిరుగుతాయేమో. ప్రయాణీకులయొక్క, రోడ్లమీద తిరిగే జనబాహుళ్యముయొక్క, మీ బసుయొక్క క్షేమంకోసం టివియస్ వారిచే బాడీ నిర్మాణంచేయించి జాగ్రత్త పడాలి.

తేలికగా ఉండి టివియస్ వారిచే నిర్మించబడిన బలిష్ఠమైన బాడీ అచంగా కూర్చునే జాగా కలిగిస్తుంది. అతి పొడుగుగా నిర్వహించవచ్చు. ఏవర్గ పాలైన తరువాత కట్టడం తిరిగి చేయవలసి ఉంటుంది. టివియస్ వారు, ఫార్గో, లేల్యాండ్, కామెట్, బెడఫర్డ్, తాతా మెర్సిడిజ్ బెంజ్ మొదలైనవాటి ఛాసీలేమైనా సరే వాటి మీద బాడీలు నిర్మిస్తారు....



కంకర పోయని కచ్చా రోడ్లమీద కూడా కుదుపులకు బదులికలకు తట్టుకోవడానికి వీలుగా ఉండేటట్టు టివియస్ వారు నిర్మించిన డిస్ట్రిక్ట్ టైపు బస్.



టివియస్ వారిచే తయారుచేయబడిన సిటీ టైపు బస్. బాడీకి ఎబవాలా రెండుంటాయి. బండిని నడిపే డ్రైవరు బందరుకు మూడు 7 అడుగుల దూరములో ఉన్న వస్తువులను కూడా చూడగలుగుతాడు.



ఎక్స్‌ప్రెస్ సర్వీసుకోసము డిస్ట్రిక్ట్ టైపు డీలక్స్ బాడీ టివియస్ వారిచే చేయబడినది.

ఇండియాలో టివియస్ పెద్ద బాడీ నిర్మాణపు సంస్థ సాలీనా 700 బాడీలు నిర్మిస్తున్నారు ఇదే దగ్గిర దగ్గిర దినసరి రెండు బాడీలు

టి. వి. సుబ్బరాయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేటు లిమిటెడ్, మధురై

బెంగుళూరు • కోయంబత్తూరు • తిరునెల్వేలి • పుదుక్కోట్టై • శేలం • కోయంబత్తూరు

GC-30

చల్లని
చిఱుచలి

మద్రాసులో చల్లని చిఱుచలిగా ఉండే యీ సమయమే నలుగురూ విందులకు వినోదాలకు వెళ్లి సరదాగాకాలముగడిపే సమయము. ఈ సమయమునకు హేండ్‌లూమ్ హౌస్‌వారు భారతదేశములో ఎక్కడెక్కడ తయారయే ఎన్నో క్రొత్త డిజైనులు, ఫ్యాషన్ల చేనేత వస్త్రములను మీకు అందచేస్తారు.

కాలము మార్పుతో ఫేషన్లు మారుతూంటే, హేండ్‌లూమ్ హౌస్‌వారుకూడ వాటితో ముందడుగు వేస్తూనేఉంటారు.

హేండ్‌లూమ్ హౌస్

9, రతన్‌బజార్, మద్రాసు-3.

అన్ని కాలములలోను ఫేషనుకు పుట్టిల్లు

321 డా॥ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి-1. 2 లిండ్సే స్ట్రీట్, కలకత్తా-16.
ఏడెన్, బాన్‌కాక్, కొలంబో, కౌలాలంపూర్, సింగపూర్.
హెడ్ ఆఫీస్: ఆల్ ఇండియా హేండ్‌లూమ్ ఫేబ్రిక్స్ మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

జన్మభూమి చేంబర్స్, ఫోర్టు స్ట్రీట్, బొంబాయి-1.

SISTA'S-HH-9

గంటల పంచాంగం

విశాఖపట్నం కార్తీక బహుళ తృతీయ 1959 నవంబరు 18 బుధవారం బహుళ తృతీయ 22-42 మృగశిర 19-22 వర్జ్యం రా 4-48.

బహుళ చతుర్థి నవంబరు 19 గురువారం ఉ చతుర్థి రా 1-6 ఆర్ద్ర 22-14 వర్జ్యం 6-34 కు.

ఆంధ్రపత్రిక

ఉదయపత్రిక మరియు సాయంకాల పత్రిక
కరపత్రి యుద్ధప్రియమగు కవి మనవుడు కరగి దా
కొనుటకు కవి పేయుకవిని
కలాపరుమను కరమదర కవకుమం కెంపన
(మహాభారతము

విశాఖపట్నం కార్తీక బహుళ తృతీయ

బుధవారం

సమాజవికాస కృషి

ప్రభుత్వం తలపెట్టి అమలు జరుగుతున్న ప్రణాళికలతోపాటు సమాజవికాస కార్యక్రమాలు ప్రారంభమైనవనుకొనడం పొరపాటే అవుతుంది. ఎందుచేతనంటే అంతకుముందు ఎప్పటినుంచో గాంధీ సూచించిన నిర్మాణకార్యక్రమం ఒకటి సమాజవికాస సాధనకు అమలు జరుగుతూ వస్తున్నది. ఆతర్వాత వచ్చిన ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం మొదలైనవి ఈ తెగకు చెందినవే. అటుపిమ్మట మరికొన్ని కొత్త అంశాలతో ఈ సమాజవికాస కార్యక్రమాలు, జాతీయ విస్తరణ పథకాలు అమలులోకి వచ్చినవి.

ఈ కొత్త కార్యక్రమాలు అమలులోకి వచ్చినతర్వాత ప్రజలలో పిటిమీద అనురక్తి, ఉత్సాహం ఏవిధంగా వున్నవో పరిశీలనలు చేయించారు. మొదటి పరిచయవర్ష ప్రణాళిక అనంతరం ప్రణాళికా సంఘంవారే ఈ పరిశీలన జరిపివున్నారు. ఆతర్వాత శ్రీ బల్వంతరాయ్ మెహతా చేత పరిశీలన చేయించారు. ఇప్పుడు సమితి సాంకేతిక సహాయపాలకవర్గం నిపుణులచేత పరిశీలన జరిపించారు. వారినివేదికే ప్రభుత్వం మొన్న ప్రకటించింది.

ఈ నిపుణులు తమ నివేదికలో సమాజవికాస కృషి ఈ శతాబ్దంలో ప్రారంభమైన మహత్తర కార్యక్రమాలలోఒకటి అని ప్రశంసించారు. కాని ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ జనంలో గాంధీ మహాత్ముని నిర్మాణ కార్యక్రమం పట్ల లిప్తభక్తి శ్రద్ధలు ఏర్పడకపోవడం మాత్రం గమనించవలసిన విషయం. ఈ లోపాన్ని ప్రణాళికా సంఘంవారు కూడా గుర్తించారు. అందుకే వారు ప్రథమ ప్రణాళిక అనంతరం ప్రకటించిన మిమాంసలో ఈ కార్యక్రమంలో నున్న లోటుపాటును స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కొత్తగా సమితులు జరిగిన కార్యక్రమాలు మొదలైన తర్వాత కూడా ప్రజలలో ఉత్సాహదీప్తి అధికమైనట్లు కనుపించదు.

ఇందుకు భారతదేశంలోని గ్రామాలలో పురాతనసభ్యత, వర్ణధర్మం, పాతరకపు భూసంబంధాల పద్ధతి పాతుకుపోయి వుండడం ఒక కారణమని సమితి నిపుణులు భావిస్తున్నారు. ఇప్పుడు వారు భావించినట్లే ఈవిషయాన్ని పరిగణించేవారు ప్రముఖ ఆర్థిక శాస్త్రజ్ఞులు కూడా లోగడ గుర్తించారు. అంతేగాక వీరు అంగీకరించిన ఈ పూర్వ పద్ధతులను బలపరిచేగా మార్చడం కష్టమని, అసాధ్యమని వారు సైతం ఒప్పుకున్నారు. ఒప్పుకొనడమే గాక ఆ ఆర్థిక నిపుణులు ఒక కొత్త ప్రతిపాదికలో లేదని, సూచన కూడా చేసివున్నారు. గ్రామీణులు ప్రాచీన పద్ధతులను, ఈ పద్ధతులవల్ల గ్రామసీమలో పెరిగిన నైపుణ్యాన్ని ఉపయోగించి అభివృద్ధి సాధించడం యోగ్యమేమో పరిశీలన చేస్తే బాగుండునని సలహా ఇచ్చారు. అరకమైన పరిశీలన ఇంతవరకు జరగలేదు.

ఇప్పుడు నిపుణులు చేసిన సూచనలో కొన్ని బాగావున్నమాట నిజమే. ముఖ్యంగా అవసర కార్యక్రమాలకి అంగబలం నిర్మాణ విషయమై చేసిన సూచన, మిగులుకార్మికబలాన్ని ఉపయోగించుకునేందుకు ఇచ్చిన సలహా బాగున్నవి. ఇందులో మొదటి మార్గాన్ని అనుసరించి చైనా(సమిష్టి వ్యవసాయ క్షేత్ర కిశ్శిమమన్నది ఏర్పడకముందు)మంచిఫలితాలు సాధించివున్నది, ఆపద్ధతి మనకు ఎంతవరకు ప్రయోజనకరమో ప్రయత్నించి చూడవచ్చు. కాని ఈ నిపుణులు రెండో సూచన అంత ఉపయుక్తమైనదిగా కనుపించదు. ఆ విధమైన సమూహానికి అంగబలం ఇప్పుడు వినియోగపడుతూనే వున్నది. కాబట్టే కొత్త కార్యక్రమాలు అవసరం అవుతున్నవి.

గ్రామ పరిశ్రమల విషయమై ఈ కార్యక్రమాలలో తగు శ్రద్ధచూపిస్తున్నట్లు కన్పించడం లేదన్న వాదన నిలవదు. లఘుపరిశ్రమలు కుటీర పరిశ్రమల విషయంలో కొన్ని కార్యక్రమాలు అమలు అవుతూనే వున్నవి. అయితే సమాజవికాస కార్యక్రమాలకు అడన్న పరిశ్రమలతో పొంతన కుదరడం లేదంటే ఒప్పుకోవచ్చు. ఇక ముందైనా ఈ లగింపు సాధించి సమితి నిపుణులు సూచించిన ప్రకారం "గ్రామాలలో ఏర్పడే మార్పులద్వారా దేశంలో సాగుతున్న పారిశ్రామికాభివృద్ధికి దోహదం లభించేటట్లు" చూసుకోవలసివుంటుంది.

విద్యార్థులపై లాఠీచార్జి

20 మందికి గాయాలు

గయ, నవంబరు 17: పన్నా మధ్యాహ్నం ఇక్కడి ఒక సినిమాహాలుపై రాళ్ళువిసిరిన ఒకవిద్యార్థి సమూహంపై పోలీసులు లాఠీప్రయోగం చేసినందుకు 20 మంది గాయపడ్డారు.

7 గురు పోలీసులకు, మేజస్ట్రేట్‌కు కూడా గాయాలైనాయి. జిల్లా మేజస్ట్రేట్ పైదర్శ పనారు కొనిబొద్దిలో పరిస్థితిపై సమీక్షలు ఉద్యోగి ఒకడు విద్యార్థిని కొట్టాడని, 8 వేలమంది గయ కళాశాల విద్యార్థులు కళాశాల మానివేసి సినిమాహాలుపై దాడి చేశారు.

ప్రధానాధ్యాపకుడు, జిల్లా మేజస్ట్రేట్ ఎంతచెప్పినా వినలేదు. పోలీసులు వచ్చి మేజస్ట్రేట్‌ను కొట్టారు. పరిస్థితి తీవ్రంగా ఉన్నందున, సినిమాహాళ్లన్నీ మూసివేయవలసిందిగా మేజస్ట్రేట్ ఉత్తర్వు చేశారు. పట్టణంలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

నిజామాబాద్ గ్రామాలకు నీటి సరఫరా

హైదరాబాద్, నవంబరు 16: నిజామాబాద్ జిల్లా వేల్పూరు, కిసాన్‌సాగర్, పడ్గల్, దొంకొండ గ్రామాలకు త్వరలోనే పుష్కలమైన నీరు సరఫరా కానున్నది. ఇందు నిమిత్తం భారత ప్రభుత్వంవారు రు 37,500 లు విరాళం ఇచ్చారు. మరో అంతే మొత్తాన్ని గ్రామస్థులు ఇస్తారు.

పర్వ పని పూర్తి అయిందనీ, 1960 మార్చి లోగా ఈ గ్రామాలకు మంచి నీరు సరఫరా తిథ్యమని అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వెం టరెడ్డి ఈ గ్రామాల్లో ప్రస్తుతించిన అంతరం తెలియజేశారు.

పొరుడు వ్యాధినివారణ చట్టం

హైదరాబాద్, నవంబర్ 15: తెలంగాణా ప్రాంతంలో 1940 సంవత్సరపు పొరుడు వ్యాధి నివారణ చట్టమును అమలు జరుపుటకు వీలుగా ప్రభుత్వంవారు ఒక బిల్లును ప్రకటించారు.

చైనా రాయబారి దుష్ప్రచారం అంతమొందాలని ఢిల్లీ హెచ్చరిక

దౌత్య మర్యాద నిలుపుకోక పోతే చర్య: పెకింగ్‌కు లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 16: భారతదేశంలోని చైనా రాయబారి కార్యాలయం చేస్తున్న దుష్ప్రచారాన్ని పెకింగ్ దృష్టికి కేంద్రప్రభుత్వం తెచ్చింది. చైనా ప్రభుత్వం అధికార ప్రకటనలు తప్పితే భారత ప్రధానాలను విమర్శించే ఎటువంటి సమాచారాన్ని, బులిటన్‌ను ప్రకటించవలదని చైనా రాయబారిని ఢిల్లీ కోరింది కూడా."

సెప్టెంబర్ 24 వ తేదీన, అక్టోబర్ 30 వ తేదీన భారతి విదేశాంగశాఖ ఢిల్లీలోని చైనా రాయబారికి అందజేసిన రెండు లేఖలలో భారతప్రభుత్వపు విధానాలను కాని, కేంద్ర మంత్రులను కాని విమర్శించే ఎటువంటి సమాచారాన్ని భారతదేశంలోని ఏ పత్రికా దౌత్య ప్రతినిధులు ప్రచురించకుండా ఇతరులకు పంపకుండా అనుమతించే దిలేదని స్పష్టం చేసింది.

భారత్‌లోని చైనా రాయబారి కార్యాలయం ప్రచురిస్తున్న "చైనా టుడే" పత్రిక "పీపుల్స్ డెయిలీ" సెప్టెంబర్ 12 16 తేదీల పంచికలలోని వ్యాసాలను పునర్ముద్రించడం పట్టను, చైనా-భారత్ సరిహద్దు అసలు సమస్యలంటూ ప్రకటించిన విశాలపటను భారత ప్రభుత్వం తన లేఖలో విస్మయం, విషాదాలు వ్యక్తం చేసింది భారత ప్రభుత్వం ఎంతగా హెచ్చరికనే వున్నప్పటికీ ప్రధాని నెహ్రూను, భారత ప్రభుత్వ విధానాన్ని విమర్శించే వ్యాసాలు ప్రకటించడం విచారకరమన్నది.

చైనాను విమర్శించిన భారతి వార్తా పత్రికల వ్యాసాలను కాని, వాయుకుల ప్రసంగాలను కాని, ప్రభుత్వ ప్రతినిధుల ప్రకటనలను కాని చైనా రాయబారి కార్యాలయం ప్రచురించి పునర్ముద్రించకపోవడం ఆశ్చర్యకరమన్నది.

అక్టోబర్ 28 వ తేదీన చైనా ఒక మెమొరాండంను భారత ప్రభుత్వానికి అందజేసింది. చైనా రాయబారి కార్యాలయం ప్రచురణలలో చైనా శాంతివిధానం, విప్లవ రంగాలలో అసాధారణమైన విజయాలు వుంటున్నవని, చైనాగురించి భారతప్రభుత్వము, ప్రజలు మరింత తెలుసుకొనడం ద్వారా ఉభయదేశాల మైత్రి పెంపొందించడమే ఈ ప్రచురణల ఉద్దేశ్యమని ఉన్నదని అన్నారు. భారతప్రభుత్వం ఇదివరించిన వ్యాసాలను చైనా ప్రభుత్వవార్తాపత్రిక పంపివేస్తానని, వాటి ప్రచురణ భారత-చైనా మైత్రికి విఘాతం కలిగించనిదిగా తమకు అర్థంకాకుండా వున్నదనికూడా ఆ మెమొరాండంలో పేర్కొన్నది.

అక్టోబర్ 30 వ తేదీన ఈ మెమొరాండంకు భారతప్రభుత్వం సమాధానమిస్తూ చైనాప్రతినిధి కార్యాలయాలు భారతప్రభుత్వ విధానాలను ప్రత్యక్షంగా కేమి, పరోక్షంగా కేమి విమర్శించే వ్యాసాలను ప్రచురించడాన్ని ఇతరులకు పంపడాన్ని అభిప్రాయపడే హక్కు తమకు పూర్తిగా వున్నదని స్పష్టం చేసింది. దౌత్యప్రతినిధులు మర్యాద పాటించేందుకు తగుపర్యవసానాలకు అధికారంకూడా తమకు వున్నదన్నది.

పత్రికాలలోని భారతి రాయబార కార్యాలయాలు చైనా-భారతమైత్రిని భంగపరచే బులిటిన్‌లు ప్రచారం చేస్తున్నట్లు చైనా చేసిన ఆరోపణకు భారతి ప్రభుత్వం సమాధానమిస్తూ ఆ బులిటన్‌లు అంతర్జాతీయంగా అమలులో వున్న దౌత్య మర్యాదలకు భిన్నంగా లేవన్నది. పరోక్షకథనంలో భారతి రాయబారి కార్యాలయం కార్యక్రమాలను విమర్శించే హక్కు చైనాకు లేదంటూ ఆయా దేశాలనుంచి ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలియజేసింది.

దలైలామా ప్రకటనలను భారతి రాయబార కార్యాలయాల ప్రచురణలలో పాల్గొనుపచారిని చైనా చేసిన విమర్శలకు భారతి ప్రభుత్వం తన లేఖలో యిలా సమాధానమిచ్చింది:

"దలైలామాను భారత్‌లో ఒత్తిడిలో పెట్టి వుంచారని నిందారోపణ ఆరోపణను చైనా ప్రభుత్వం చేసింది. దలైలామా భారత్‌లో మొట్టమొదట చేసిన ప్రకటనకు భారత అధికారులు కొంతవరకు కారణమని కూడా ఆరోపించింది. దలైలామా ప్రకటనను భారతి రాయబారి కార్యాలయాలు పునఃప్రచురించడంవల్ల ఆయన స్వతంత్రగా తనకు తానై ప్రకటన చేసినది, ఒత్తిడిపై, ఇతరులు ప్రోత్సాహం ప్రోద్బలాలపై చేసినది విదేశ వార్తలు తీర్పు యిచ్చేందుకు అవకాశమేర్పడేదంటే భారత్ తన లేఖలో ప్రధానమైన సమర్పించిన అధికారప్రతిలోనే వున్నది.

గత జూలై 14 ఆగస్టు 26 తేదీలనుగ్యా ఆరోపణలు భారతి విమానాలు చైనా గగన వీధులలో చొరబడినవన్న ఆరోపణ నిరాధారమని భారతి ప్రభుత్వం తెలియజేసింది.

గత ఆగస్టులో జపాన్‌నుంచి సామగ్రి తెస్తున్న ఐ. ఎన్. ఎస్. మాగారి నౌక చైనా తీరదీవులకు 12 మైళ్ళ దూరంలో ప్రయాణించక తప్పనిపరిస్థితిని, భారతి నౌకకాక మరేదైనా ఆ దూరంలో ప్రయాణించకతప్పదన్న విషయాన్ని అక్టోబర్ 29 వ తేదీ లేఖలో భారతి ప్రభుత్వం వివరించింది. తమ నౌక ప్రయాణం సరిగా చైనా అధికారులకు సంగతిగా వే తెల్పివామనిచెబుతూ నౌక సాగించిన ప్రయాణాన్ని అమిత్రచర్యగా పెకింగ్ పేర్కొనడం ఆశ్చర్యకరమన్నది.

గత జూలైలో ఐ. ఎన్. ఎస్. మైసూర్ చైనా సముద్ర ప్రాంతంలో గురాక్రమణకు ఒడిగట్టిందని పెకింగ్ ఏప్రిల్ తేదీ లేఖలో చేసిన ఆరోపణకు భారతి ప్రభుత్వం విస్మయం వ్యక్తపరిచింది. ఈ ఆరోపణపై పూర్తి దర్యాప్తు జరపగా చైనా చెప్పినట్లుగా ఈ నౌకకు సరిహద్దు రక్షకులనుంచి ఎటువంటి సంకేతాలు చేరి వుండలేదని విదితమైనదన్నారు. మైసూర్ నౌక సుహృద్భావ యాత్రగా చైనా వెళ్ళినది. అది వెళ్ళిన సంవత్సరానికి చైనా ఆరోపణలు చెయ్యడం ఆశ్చర్యకరమని ఢిల్లీ తన సమాధానంలో పేర్కొన్నది.

చైనా ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 16: చైనా ఆకాశప్రాంతంపైన, సముద్రప్రాంతంలోను భారత్ గురాక్రమణ జరిపినట్లు చైనా చేసిన ఆరోపణలపై ఉభయ ప్రభుత్వాలమధ్య నడుచిన ఉత్తరప్రత్యుత్తరాలు నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ సమర్పించిన అధికారపత్రంలోకి ఎక్కాయి.

గత జూలై 14 ఆగస్టు 26 తేదీలనుగ్యా ఆరోపణలు భారతి విమానాలు చైనా గగన వీధులలో చొరబడినవన్న ఆరోపణ నిరాధారమని భారతి ప్రభుత్వం తెలియజేసింది.

గత ఆగస్టులో జపాన్‌నుంచి సామగ్రి తెస్తున్న ఐ. ఎన్. ఎస్. మాగారి నౌక చైనా తీరదీవులకు 12 మైళ్ళ దూరంలో ప్రయాణించక తప్పనిపరిస్థితిని, భారతి నౌకకాక మరేదైనా ఆ దూరంలో ప్రయాణించకతప్పదన్న విషయాన్ని అక్టోబర్ 29 వ తేదీ లేఖలో భారతి ప్రభుత్వం వివరించింది. తమ నౌక ప్రయాణం సరిగా చైనా అధికారులకు సంగతిగా వే తెల్పివామనిచెబుతూ నౌక సాగించిన ప్రయాణాన్ని అమిత్రచర్యగా పెకింగ్ పేర్కొనడం ఆశ్చర్యకరమన్నది.

గత జూలైలో ఐ. ఎన్. ఎస్. మైసూర్ చైనా సముద్ర ప్రాంతంలో గురాక్రమణకు ఒడిగట్టిందని పెకింగ్ ఏప్రిల్ తేదీ లేఖలో చేసిన ఆరోపణకు భారతి ప్రభుత్వం విస్మయం వ్యక్తపరిచింది. ఈ ఆరోపణపై పూర్తి దర్యాప్తు జరపగా చైనా చెప్పినట్లుగా ఈ నౌకకు సరిహద్దు రక్షకులనుంచి ఎటువంటి సంకేతాలు చేరి వుండలేదని విదితమైనదన్నారు. మైసూర్ నౌక సుహృద్భావ యాత్రగా చైనా వెళ్ళినది. అది వెళ్ళిన సంవత్సరానికి చైనా ఆరోపణలు చెయ్యడం ఆశ్చర్యకరమని ఢిల్లీ తన సమాధానంలో పేర్కొన్నది.

దురాక్రమణ నుండి తుకేర్ గ్రాంకు విముక్తి

14 మాసాల అనంతరం పాక్ సేనల నిష్క్రమణ

తుకేర్ గ్రాం, నవంబరు 17: అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోవున్న తుకేర్ గ్రాం, దాదాపు 14 మాసాల అనంతరం, నేడు మళ్ళీ భారతదేశ అధీనంలోకి వచ్చింది.

ఆ ప్రాంతం నుంచి భారతీయులు నిబ్బందని ఉపసంహరించినట్లు పత్రికా వార్తలు పురస్కరించుకొని జనతా ఘటసభ్యుడు శ్రీ ఎ. బి. వాజపేయీ ప్రతిపాదించిన వాయిదా తీర్మానం పై మాట్లాడుతూ ప్రధాని పై విధంగా ప్రకటించారు. ఈ వాయిదా తీర్మానాన్ని త్రోసి పుచ్చడం జరిగినది.

వారంలో ఉన్నట్లుగా ఇటీవల కొన్ని ఆగువారాలు క్రిందటనే రాజకీయాతీతి నుంచి భారతీయ నిబ్బందిని ఉపసంహరించినట్లు, మరియూ పద్దతిని శీతకాలం ప్రారంభం కావడంతో ఇదివరిగినట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు.

బరాహోతీ నుంచి ఉపసంహరించినది పాలక నిబ్బందిని, మాత్రమేనని, పౌరులను కాదని ఆ ప్రాంతంలో ఏకాకం పౌరులు లేరని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలాచెప్పారు: బరాహోతీ విషయంలో చైనాతో సమాధానపడి ఒకనిర్ణయానికి రావడం జరిగినది. ఇది కొంతకాలంగా అమలు ఉన్నది. ఇక్కడి అసలు వివాద ప్రధానమైన ప్రాంతం కనుక ఏవేరుగు అక్కడి సేనలను పంపరాదని. ఇంతవరకు అదేవిధంగా వ్యవహరించడం జరుగుతున్నది. అక్కడికి పంపినది కేవలం పాలక నిబ్బందిని మాత్రమే. శీతకాలంలో అక్కడి పరిస్థితి క్లిష్టంగా ఉంటుంది. అందుచేత అనిబ్బందిని ఉపసంహరించడం జరిగినది. చైనా ప్రభుత్వంకూడా టిబెట్ ప్రభుత్వ అధికారి ఒకరిని తన ప్రతినిధిగా అక్కడికి పంపినది. ఈ పనిలో చైనా వారు ఎవరూ అక్కడికి రాలేదు.

"బరాహోతీ ఉన్నతి హిమాలయ ప్రాంతంలో ఉన్న కారణంచేత చైనా వారు అయినా భారతీయులు అయినా శీతాకాలంలో అక్కడి ఉండడం కష్టం. అయితే అక్కడి వాతావరణ పరిస్థితికి తట్టుకొనగలిగిన శాశ్వతమైన కట్టడం ఏదైనా నిర్మించే అవకాశాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలిస్తుంది. ప్రస్తుతానికి సూత్రం చైనాతో జరుగుతున్న ఒప్పందాన్ని పాటిస్తున్నాను. చైనా కూడా దానిని పాటిస్తున్నది".

ఢక్కా టెస్ట్

పాకిస్తాన్ 134 పరుగులకు అవుటు

ఢక్కా, నవంబరు 17: ఆస్ట్రేలియాతో ఇక్కడ సాగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో వాలుగవరోజు నేడు లంచ్ విరామ సమయానికి 70 నిమిషాలకు పాకిస్తాన్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 134 పరుగులకు అవుటు అయినది.

బరాహోతీ ప్రతిపత్తి

మార్పుచేసేయత్నం జరగలేదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 17: బరాహోతీ ప్రతిపత్తి మార్పుచేయడానికి చైనాకాని, భారతదేశంగాని తమకు తాముగా ఏలాంటి ప్రయత్నాలు చేయలేదని ప్రధాని శ్రీ నెహ్రూ శనివేళ లోక్‌సభలో ప్రకటించారు. బరాహోతీగురించి భారతప్రభుత్వానికి, మాజీ టిబెట్ ప్రభుత్వానికి చాలాకాలంగా వివాదం సాగుతున్నది.

బ్రిగేడియర్ ఘుసీంగ్ ఆధ్వర్యాన చిన్న భారతసైనికపటాలం నేడుదయం 5 గంటలకు ఈ గ్రామంలో ప్రవేశించింది.

కిందటి ఆగస్టులోనే ఈ గ్రామాన్ని ఆక్రమించిన పాకిస్తానీయ సైనికులు ఇరవై మంది. నిరిగా పగానికి కొంతకాలం ఎక్కువగా హింసాత్మకులు మిగతావారు యుద్ధీయులు.

గతరాత్రం భారత పాకిస్తాన్ సేనాసమన్వయ మంత్రులు స్థాయిలో జరిగిన సంప్రతింపులు ఫలితంగా పాకిస్తాన్ ఈ గ్రామాన్ని విడులకొన్నది. దానికి ముందు వారు ఈ గ్రామాన్ని ఆక్రమించుకొనటంతో ప్రవాదప్రతివాదాలకు కారణమయింది.

పోచంపాడు

బొంబాయి ప్రభుత్వ అభ్యంతరం

హైదరాబాదు, నవంబరు 17 — పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వం అభ్యంతరం తెల్పుతున్నట్లు, అది ప్రణాళికా సంఘం పరిశీలనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ వేళ పత్రికా ప్రతినిధులకు తెల్పారు.

"నేను పోచంపాడు ప్రాజెక్టును సూర్తి ఈ వేళ ప్రణాళికా సంఘపర్యటనలో శ్రీ సి. ఎం. త్రివేదిని కలుసుకొన్నాను. ఈ ప్రాజెక్టు కడితే, బొంబాయి రాష్ట్రంలో కడుతున్న ఒకటి, రెండు ప్రాజెక్టులకు అభ్యంతరం కలుగుతుందని బొంబాయి ప్రభుత్వం అభ్యంతరం తెలిపినట్లు వారు చెప్పారు. ఇప్పుడు దానిని వారు పరిశీలిస్తున్నారు. పోచంపాడు ప్రాజెక్టువల్ల బొంబాయి రాష్ట్రానికి ఏవిధంగా అభ్యంతరం ఉంటుందో పరిశీలించాలి. నేను డిశెంబరు మొదటివారంలో ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ సంగతి మళ్ళీ వారితో మాట్లాడుతాను." అని ముఖ్యమంత్రి అన్నారు.

చక్కెర ఎగుమతి నిషేధం

మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 17: ప్రభుత్వం, పంచదారను ఇక ఏమాత్రం ఎగుమతిచేయ ఉద్దేశించటంలేదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ వి. యం. తామస్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

"ప్రస్తుతం పంచదార పంపిణీని స్వీకరించటం కేంద్రానికి సాధ్యం కానిది, పండితి తివారీ, శ్రీయుతులు యస్. యం. బెర్జీ, సుబ్బయ్య అంబళం, కె. టి. కె. తంగమణిగార్లు వేసిన అనేక ప్రశ్నలకు సమాధానం కావుతూ శ్రీ తామస్ ప్రసంగించారు. ప్రభుత్వం, రాష్ట్రాలకు చక్కెర కోటాలను నిర్ణయించి ఉంది. ఫ్యాక్టరీవద్దనూ దరలను నిర్ణయించింది. ఉత్పత్తి హెచ్చివస్తుండే ఈ చక్కెర కొంతకాలమం కొనటానికి వీలుంటుంది. ఇంకా ఎక్కువ పండించేందుకు ప్రోత్సాహకరంగా చెరకు ఉత్పత్తిదారులకు కొన్ని సదుపాయాలనుగూడా ప్రభుత్వం ఇవ్వదలచింది" అని ఆహారశాఖ ఉపమంత్రి చెప్పారు.

చెరకు ఉత్పత్తిదారులు, ప్రభుత్వం ప్రకటించిన ధరతో తృప్తి చెందకపోయే చోట్ల నిర్ణయించినట్లు శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా ఏదైనా చేయగోగుతున్నదీ లేనిది తెలపాలన్నారు.

దీనికి ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సమాధానంఇస్తూ చెరుకుధర, ఇతర పంటల ధరలతో ముడిపడి ఉండాలన్నారు. ఇప్పుడు చేసినది కూడా గోధుమలను సహ పంటలే చేసినట్లు కొందరు వాదించారు. ఇటీవల ఇచ్చిన ప్రోత్సాహ పరుపాయాలు చాలవనే ప్రభుత్వం భావిస్తున్నది. చెరకు ధర ఇంకా పెంచేటట్లయితే ఇతర వ్యవసాయ పనుకుల ధరలు కూడా పెరుగుతవి కాబట్టి, దానిని మించిపోవటం అసాధ్యం.' అని మంత్రి స్పష్టంచేశారు.

ముందు వెనుకలు...

"ఒకరిని నీవు ద్వేషించావా వారు నిన్ను ద్వేషిస్తారు. ఒకరిని అసహ్యం మీదావా అలాగే నిన్ను వారు చూస్తారు - ఇది నా దృఢ విశ్వాసం"— అన్నాడు సెగ్రూ మెన్ అమెరికన్ టి. వి. కార్యక్రమంలో.

యువకులుగా కొన్ని రీతులు రీతులు మనిషి అలవాటు చేసుకున్నాడు. అనుభవమూ, ఆలోచనా ఆ నీతులకు రీతులకు అలవాటైనది. అప్పటికప్పుడు అదే అనుభవం. అదే ఆలోచనా కొంతవానిని అటూ ఇటూ మార్చుకొనటకు కూడా దారితీస్తూ వస్తున్నది.

మనిషి బాహ్య పరిసరాలు, తీరను గుణంగా కొన్ని బాహిరి ప్రవృత్తులు మారుతూ వచ్చినా, మనిషి చిత్తవృత్తి అంతగా మారిపోలేదు.

అంగుళాని విప్రచీనసూక్తి, ప్రపంచమో చేటికి పరిణతి సరళాచారాన్ని ఎందర్నవనిపిస్తుంది; సమయాని కొక పాత్రాన్య మార్గపదర్శకమవుతుంది.

ఆ కారణం కాకపోతే అలవాటే అనుభవాలను ఆసరాగా తీసుకొని ప్రవచన కొచ్చాలు. వాటకాలు, కథలు. గాథలూ చేటికి మనమంతి అవక్తితోనూ నడిపడం ఎలా సంభవిస్తుంది!

మరి అట్లని అన్ని విధాలా అతిరాలా అవటేలాగే నేడూ అనుకరిస్తాయా? అంటే గబాలున అవాని అని అంగీకరించలేము.

ఏవైనా కొన్ని ఏ ఒక్క ప్రత్యేక విషయానికి చెందని సామాన్య పదార్థాలన్నవే అనిపిస్తుంటుకుఇదంతా పాతకాలం వాటమాటలే అని కొట్టి పారవేయడం సుతరామూ సాధ్యంకాదు.

తోడివారిని ఆదరించాలి. బాధితులను అనురాగంతో చూడాలి- అభద్ధ మాడకూడదు, అ సేయం మంచిదిఅలాసవలసి మారిపోతుంటే పర్యవసానాలన్నవి. వ నిని అలా కాదు అని ఎవరూ అనరు; అవలేరు.

అయితే లోకం వాటినుండి వేటిదను కొ- వివరాలలో విభిన్నతలు, విభిన్నతలు ఎన్ని మొలకలేతినా- సామాన్య స్వరూపం దృష్ట్యా అంతిమారినట్లు కనిపించదు.

శాస్త్రవేత్తలు పాత అధ్యాయాలు తొలగించవలసిన అవసరం ఏర్పడడం లేదు - కొత్త అనుబంధాలు చేర్చవలసి గాపడం తప్పడం లేదు.

అందువల్లనే ఒకొక్క మాటు అదే నీతులు కొంతేదూ విన సాంపుగా ఉండడం తప్పితే వీనిలో ఆకర్షణ ఏం మిగిలిపడ్డాయి- అని అకేమని అని వేదనా అనిపిస్తుంది. ఆ సేంతి పాహాపం ఒకొక్కప్పుడు- ఒకొక్కప్పుడేం సర్వ సామాన్యంగా లోపించి పోవచ్చు.

లక్షణాలు అమూర్తం పాహాపమున్న వారు అంటు లరని కొందు. ఎప్పటి కప్పుడు ఈ పాహాసిలు ఉద్భవిస్తున్నారు. పూర్తిగా మామూలు మాటలకు తిల్లక్రింగులుగా మరో కొత్త భాషలు చెప్పి విశిష్ట వ్యక్తులుగా పరిగణింపబడుతూనే ఉన్నారు.

ఎంతో దగ్గరవుంటేనేం ఎంతో తెలివుంటేనేం - అనుభవం కావాలివాయనా అనుభవం. ఈ మాట పర్యాయ పర్యాయ వివరణనే ఉంటుంది.

కాని ఈ మాటను తిల్లక్రింగులు చేసి పెంగ్లిర్డ్ — అనుభవమే గొప్పగుణమైతే గోముల్లో వున్న రాష్ట్రప్రపంచంలో అందరికంటే మహామేధావులు కావలసిందే- అని నెక్కిరించి పెళ్ళాడిపోయారు.

ఇంతకీ ప్రతిదానికీ ఇటు చెప్పు మాత్రమే కాదు, అటు చెప్పు కూడా ఉంటుంది.

ఒక చేపే చూస్తూ ముక్కుపుటాలగా ఎడిపోతే. కొన్ని పార్టు కాపకాలు జారవచ్చు, మరీ మిక్కుటమైతే ముక్కు దోక్కు నిలోపడడమా జరగవచ్చు. జరగదని నొక్కి వక్కాణించడం పటుకు పాత్యం కాదు.

కేవలమే మన ప్రధాని అన్నట్లు ఒకరిని ద్వేషిస్తే మనమూ ఒకరద్వేషానికి అర్హం కావడం, ఒకరిని ఆదరిస్తే మనలనూ ఒకరు ఆదరిస్తారనడం చాలకాలం నుండి గొప్పవాళ్ళందరూ అంటున్న మాటే. అందరకూ శిరోధార్యమైన మాటే- కాదనడానికి ఎన్ని కుందేళ్లు కావాలి!

కాని...

ఈమాట మనమే కాక మనలో తి వారూ అనుసరిస్తే అప్పుడు లోకమంతా అనురాగమయమే అయిపోవచ్చును. అలా పాత్యమా సంభవిస్తుందా?- అన్నదొక చిన్న అనుమానమేం, పెద్ద అనుమానమే.

ఆచరించగలిగే ఆ అనుమానానికి నివారకమూ అంతర్గతిస్తైనా ఉన్నదేమో!

మనం ద్వేషించడం, ప్రేమించడం- ఏదీ నిశ్చలంగా తేల్చుకోని దశలో ఉన్నప్పుడే ఎగిటివాడు తకేమని మనలను ద్వేషించి పారవేస్తాడనుకొండి. అప్పుడు వాడు ద్వేషించాడు. గమనమనం ద్వేషించడం అటుమండి చూస్తే న్యాయమే అవుతుందికదా!

మన అనురాగం క్రమ్మరించే వీలు ఎగిటివాడిద్వారా కలగాలా, లేక మరొకరు ద్వేషించినా పరే నీవు ప్రేమించాలా?

ఒక చెంప కొడితే మరొక చెంప చూపమన్నదు క్రీస్తు. కొట్టడమను అహింసతో ఎదుర్కొమ్మని లిటిమ్ ప్రజలను ఆదాడు గాంధీజీ ఉద్బోధించాడు.

అన్నీ మహాత్ముల మనః కమలాకర్ణలలో విరిసిన తామర రేకులు.

అని సర్వదా, సర్వదా అందరికీ ఆచరణయోగ్యాలా? మామూలు మనుషులు నడవ వలసిన కాలిబాటలా? ఏమో మరి!

ఒక్కటొకటుకు నిజం. నిత్యజీవితంలో నీ చాపక్రిందికి నీళ్ళు తెస్తున్న తోడివాడు, ఎంతమంచి తోడివాడైతేనేం. ఏకశాకీగా వానిమీద ప్రేమను గుమ్మరించి పారవేయాలన్నప్పుడు మటుకు, రామూలు మనిషి కాపతిట పటాయించవలసి వస్తుంది.

అట్లని ఆ సర్వీసదానం తిప్పకుంటున్నానని కొందు సుమండీ. అన్నిటికీ ఇటు చెప్పేకాక అటుకేసూ ఉంటుంది అదీ కాస చూడ్డం నుంచిది సుమా- అని జ్ఞాపకం చేయదంవలకే నాపని.

మంచు. మనుకలు అలా నిండ మన్నదీ మనిషిగా ఉన్నకా

ఇంజనీరు భార్య హత్యానేరం:

గజపతిరావు నాయుడుపై సెషన్స్‌లో విచారణ ప్రారంభం

మేజిస్ట్రేట్ కోర్టులో చెప్పిన విషయాలు ధృవపరుస్తూ ఉమామహేశ్వరి సాక్ష్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఖమ్మం, నవంబరు 16: గత ఆగస్టు 10 వ తేదీన భార్యకు మలమ్మను రివాల్వరుతో కాల్చినందుకు సెంట్రల్ మున్సిపల్ అయిన ఎలక్ట్రికల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ గజపతి రావు నాయుడు పై నేడు ఇక్కడి సెషన్స్ కోర్టులో విచారణ ప్రారంభమైంది. జె. ఎస్.

సెషన్స్‌జడ్జీ శ్రీ జె. ఎన్. వాఘేలా ముద్దాయి పెరలతో పనిచేసి విసిగిపోయిన పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. మల్లిఖార్జునుడు ప్రాసిక్యూషన్ కథనాన్ని వివరించారు.

అనంతరం ప్రాసిక్యూషన్ మొదటి సాక్షి కుమారి ఉమామహేశ్వరి సాక్ష్యం ఇచ్చింది. వివిధ ప్రశ్నలకు సమాధానంగా ఆమె ఇలా చెప్పింది: మేము స్టేట్ గెస్ హౌస్‌కు పడమరగా ఉన్న మేడలో ఉన్నాం. మేము ఉన్నది విజయవాడలో నివసించు పేట. కనకమ్మగారు మా నాన్నగారి భార్య. మేం ఆరుగురు. పెద్దక్క పేరు అన్నపూర్ణ. రెండవ అక్క పేరు విజయలక్ష్మి. తరువాతి వాడు వేణుగోపాలరావు. నాలుగవది నేను. తరువాతివాడు వీరరాఘవరావు. ఆరవవాడు వీరరాఘవయ్య, తరువాత అమ్మాయి కౌముది. అక్కల కిద్దరికి వివాహమైంది. అమ్మ చనిపోయాక అన్నయ్య వేణుగోపాలరావు మాతో నే ఉంటున్నాడు. నేను బి. ఎ. మొదటిసంవత్సరం చదువుతున్నాను. నేను అవివాహితను. తమ్ముడు వీరరాఘవరావు బి. యస్. సి. చదువుతున్నాడు. నా వయస్సు 18 సం॥ లు॥ చిన్న చెల్లెలు వయస్సు 9 సం॥ లు."

ప్ర: మీ నాన్న రెండో వివాహం చేసికొన్నారా?

జ: ఔను.

ప్ర: ఆమె పేరు?

జ: లలిత.

ప్ర: ఆమెకు సంతానం ఉందా?

జ: ఒక అమ్మాయి ఉంది; పిల్ల వయస్సు సుమారు 16 సంవత్సరాలు.

ప్ర: లలితగారు ఆమెకు మా రైమీతో ఉంటున్నారా?

జ: లేదు.

ప్ర: వారు ఎక్కడ ఉంటున్నారా?

జ: నాకు తెలియదు.

ప్ర: మనో ఎర్రి ఏమైనా వారికి ఇస్తున్నారా?

జ: తెలియదు.

ప్ర: లెజవాడలో అరండల్ పేటలో బ్రాహ్మణయువతి అయిన లలిత అనే ఆమెను మీరు ఎరుగుదురా?

జ: నాకు తెలియగు.

ప్ర: శాంతలక్ష్మి అనే అమ్మాయి తెలుసా?

జ: తెలియదు.

ప్ర: మీతల్లి ఎప్పుడు మరణించారు?

జ: గత ఆగస్టు పదో తేదీ. ఆరోజు సోమవారం.

ప్ర: ఆ క్రిందటి శనివారం నాన్నగారు ఇంటివద్ద ఉన్నారా?

జ: సాయంకాలం 5 గంటల వరకు ఉన్నారు.

ప్ర: తరువాత ఎక్కడకు వెళ్లారు?

జ: బయటికి వెళ్లారు.

ప్ర: ఆరోజు ఒక్కరేనా వెళ్లింది? ఇంకెవరయినా ఉన్నారా?

జ: తెలియదు.

ప్ర: మళ్లీ ఎప్పుడువచ్చారు?

జ: ఆదివారం ఉదయం.

ప్ర: ఆదివారం నాడు ఎక్కడికీ వెళ్లలేదా?

జ: వెళ్లలేదు.

ప్ర: ఆదివారం ఇంట్లో మామూలుగానే ఉన్నారా?

జ: మామూలుగానే ఉన్నారు.

ప్ర: నాన్నగారికి లిక్కరు త్రాగే అలవాటుంది?

జ: నాకు తెలియదు.

ప్ర: ఆదివారంనాడు మీ రెండో అక్క ఊళ్లో ఉన్నారా?

జ: ఆనాడు అనంతపురం అత్తవారింటికి అన్నయ్య వేణుగోపాలరావును తీసుకు వెళ్ళింది.

ప్ర: ఆరోజు మీ అమ్మ, నాన్న ఏమైనా పోట్లాడుకున్నారా?

జ: అంతకుముందు రోజుకి వెళ్ళడానికి ముందు రెండో అక్క అమ్మగారు డబ్బు అడిగింది. కాని డబ్బు ఇవ్వలేదు. అక్క అలిగి వెళ్ళిపోయింది. దానిని గురించి మా అమ్మ, నాన్న ఘర్షణ పడ్డారు.

ప్ర: కొట్టడం ఏమైనా జరిగిందా?

జ: లేదు.

ప్ర: ఆదివారం రాత్రి 10 గంటలకు మీ ఇంటికి ఎవరైనా వచ్చారా?

జ: ఎవరూ రాలేదు.

ప్ర: అర్ధరాత్రి వారు ఎక్కడ పడుకున్నారు?

జ: మేము నలుగురము పిల్లలము మేడమీద తూర్పువైపు గదిలో పడుకున్నాం.

ప్ర: ఆ రాత్రి మెలకువగానే ఉన్నావా?

జ: 9 గం॥ కి నిద్రపోయాను.

ప్ర: పడుకోవడానికి ముందు నీవు రివాల్వరును చూశావా?

జ. శనివారంనాడు రాత్రి మొదటిసారి రివాల్వరును చూశాను. దానిని మా అమ్మ ఆనాడు నాకు ఇచ్చింది.

ప్ర: రివాల్వరు అమ్మ ఎందుకిచ్చారు?

జ: పిలేలా దాచమని. అది నేను దాచాను (కోర్టులో చూపిన రివాల్వరును ఆమె గుర్తుపట్టింది.)

సాక్షి గురికొన్ని ప్రశ్నలకు యీ విధంగా జవాబు చెప్పింది.

"మా అమ్మకు ఆదివారంరాత్రి 9½ ప్రాంతంలో రివాల్వరును తిరిగి ఇచ్చాను. మళ్లీ ఆ రాత్రి నేను ఆ రివాల్వరును చూడలేదు. ఆరోజు మధ్యాహ్నం మా రెండవబావ శ్రీ నరేంద్రరాజులు మా ఇంటికి వచ్చారు. మా అమ్మ రివాల్వరు ఇమ్మని నన్ను అడిగినప్పుడు మా బావగారికి దానిని (రివాల్వరు) ఇచ్చి, దాని మెకానిజం చూపుమని అడిగాను. అప్పుడు మా నాన్న కూడా మీదఉన్నారు. ఆ సమయంలో అమ్మతో నాన్న ఏమన్నారో తెలియదు. మేము క్రింద ఉన్నాం. నేను రివాల్వరును మా అమ్మకిచ్చాను. అప్పుడు నాన్న క్రిందికి దిగివస్తున్నారు. అమ్మ రివాల్వరును మా నాన్నకిచ్చింది. తరువాత అమ్మ, నాన్న మేడపైకి వెళ్లిపోయారు.

"ఆదివారంనాడు నాన్న రెండు పూటలా భోజనంచేశారు. సోమవారం నాడు నెల్లూరుగట్ల మా బావ వెళ్లిపోయాడు. మా బావను అమ్మ పంపింది. ఆ రాత్రి తమ్ముడు వీరరాఘవరావు క్రిందగదిలో (పడమరవైపుగది) పడుకున్నాడు. నౌకర్లు ఇదరూ-నాగభూషణం, వెంకటేశ్వరరావు-క్రింది వరండాలో పడుకున్నారు. వంటమనిషి సాధారణంగా పి. డబ్ల్యు. డి. ఆఫీసులో పడుకుంటాడు. ఆదివారం రాత్రికూడా అక్కడికే వెళ్లి పడుకున్నాడు. అప్పుడు సుమారు 8-30 దాటుంది.

అమ్మ, నాన్నల ఘర్షణ

"భావను సాగనంపిన తరువాత అమ్మ మేడపైకి వెళ్ళింది. అమ్మ నాన్న గదిలో ఉంది. అప్పుడు నాన్న కాఫీ తెమ్మని అమ్మను అడిగారు. కాఫీ తెచ్చేందుకు అమ్మ క్రిందికి వచ్చింది. అమ్మ కాఫీ తెచ్చింది, లేనిదీ నేను చూడలేదు. అమ్మ పైకి వెళ్లింది. తరువాతి అమ్మ, నాన్న బిగ్గరగా మాట్లాడుకోవడం విన్నాను. రెండో అక్కకు డబ్బు ఇవ్వలేదేమని అమ్మ అంటోంది. ఇలాచేస్తే ఇక వాళ్లు మన ఇంటి వస్తారా అంది. మాటి మాటికి డబ్బు అడిగితే డబ్బు ఇవ్వలేనని నాన్న అన్నారు. "నీవు డబ్బు కావాలని మళ్ళీ బతికి చేస్తే నేను ఇంటినుంచి వెళ్ళిపోతాను" అన్నారు నాన్న. "మీరు వెళ్ళిపోతే మేము ఎట్లా ఉంటాం?" అని అమ్మ అంటోంది, ఈ సంభాషణ విన్నాక, నేను లేచి భోజన హాలులోనికి వచ్చాను. అప్పుడు మా అమ్మ, నాన్న ఇద్దరూ నాన్న పడక గదిలో ఉన్నారు. నాకు మా అమ్మ వివు, నాన్నముఖం కనిపిస్తోంది. అమ్మ కుడిచేతిలో రివాల్వరు ఉంది. అమ్మ రివాల్వరును వీపు పైపెటుకుని ఉంది (ఎలా పెటుకుని ఉన్నదీ సాక్షి ప్రత్యక్షంగా చూపింది). అప్పుడు అమ్మ గదిగుమ్మంలో ఉంది. అమ్మ ఎవరితో నాన్నను అడుగుతోంది. నాన్న బయటకు రావాలని ప్రయత్నిస్తున్నారు. ఆకున బయటికి రాకుండా అమ్మ అడ్డుకొంటోంది. చెల్లెళ్ళు కూడా అప్పుడు బయటికి వచ్చారు. మేం అంతా కలిసి నాన్నను గదిలోనికి త్రోసివేశాం. అమ్మను దక్షిణ వరండాలోనికి త్రోసివేశాం. అమ్మచేతినుండి రివాల్వరును తీసికోవాలని నేను చెల్లెలు ప్రయత్నించాము. అమ్మచేతితో గట్టిగా పటుకుని ఉంది. అంతమేము రివాల్వరును గట్టిగా లాగాం. అప్పుడు అది పేలింది. రివాల్వరు పడిపోయింది. అమ్మ క్రిందబోర్లా పడిపోయింది. అప్పుడు నేను రివాల్వరును తీసి మేడమీదనుంచి క్రిందపడవేశాను. తరువాత క్రిందకు వెళ్లాను. అప్పుడు తమ్ముడు క్రిందవరండాలో ఉన్నాడు. మేమిద్దరమూ రివాల్వరును తీసుకుని ఆఫీసర్ల క్లబ్బుకు వెళ్లాం. అక్కడ మార్కర్ భార్యను కలిసికొని ఉరినాన్నగారితో గాయపడినందున దీనిని మా నేస్తేభగుంపస్తోందనిచెప్పి దానిని ఇమ్మని చెప్పాం. దానిని ఆమె మేడ మెట్లక్రింద దాచింది. మేం తిరిగి మా ఇంటికి వచ్చాము. అంతలో అమ్మ చనిపోయిందని బంట్రోతు చెప్పాడు. నేను తిమ్మడు మేడపైకి వెళ్లాము. అప్పుడు అమ్మ ప్రక్కన నాన్న ఉన్నారు. చెల్లెలుకూడా అక్కడే ఉంది. అంతా ఏడుస్తున్నారు. మేము కూడా ఏడుస్తూ కూర్చున్నాం. తరువాత అక్కడకు పోలీసులు వచ్చారు. పోలీసులువచ్చేసరుంగు అమ్మ మరణంవిషయం నేను ఎవరితోనూ చెప్పలేదు. పోలీసులు వినబడింది.

ప: వినబడలేదు.

ప్ర: రివాల్వరును గురించి మీరు, మీ అమ్మగారి మధ్య సంజలాట జరిగిందనీ, అలాగనంలో అది పేలిందనీ మేజస్ట్రేట్ గారితో చెప్పారా?

ప: చెప్పలేదు. చెప్పకపోవడానికి కారణం ఆ విషయం టైపుచేసిన స్టేట్‌మెంట్‌లో లేదు కనుక.

ప్ర: మీరు రివాల్వరును చూచింది నాన్నగారి చేతిలో నే కాని అమ్మగారి చేతిలో కాదు.

ప: అమ్మగారిచేతిలో నే చూచాను.

ప్ర: రివాల్వరును నాన్నగారు కణతకు గురిపెట్టుకుని ఉండగా దానిని వారు లాగి క్రింద పారవేశారని చెప్పారు.

ప: అది నిజంకాదు.

ప్ర: మీ ఇంటికి ఎదురుగా సుబ్బారావుగారనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉన్నారు.

ప: ఔను; ఉన్నారు.

ప్ర: సుబ్బారావుగారు మీ ఇంటికి వస్తూ మిమ్మల్ని గుమ్మంవద్ద కలిశారు.

ప: అవ లాయన మా ఇంటికి రాలేదు.

ప్ర: సుబ్బారావుగా రింటికి వచ్చారనీ, ఆయనతో మీ ఇంట్లో హత్య జరిగిందని నీవు చెప్పావనీ, మీరు తిన ప్రతిపను పాడుచేస్తున్నారని మీ నాన్న అన్నారని అంటున్నాను.

ప: అది నిజంకాదు.

ప్ర: పోలీసు డిప్యూటి సూపరింటెండెంట్ కామేశ్వరరావుగారికి ఫోన్ చేశారా?

ప: లేదు. మేజస్ట్రేట్ తో అలా చెప్పడం టైపు చేయబడిన స్టేట్‌మెంట్ ప్రకారం జరిగింది.

ప్ర: కామేశ్వరరావు ఉదయం మీ ఇంటికి వచ్చారా?

ప: తెలియదు.

ప్ర: శ్రీ కామేశ్వరరావు మీకు బంధువులు.

ప: ఔను.

ప్ర: పోలీసు లిచ్చిన టైపు స్టేట్‌మెంటు మీవద్ద ఉందా?

ప: వారే తీసివేసికొన్నారు.

ప్ర: అవి ఎన్ని గంటల కచ్చారు?

ప: సాయంత్రం 5 గంటకు.

ప్ర: టైపు స్టేట్‌మెంటులోని విషయాలే మేజస్ట్రేట్ కు చెప్పావు, దానిలో లేనివి ఏమీ చెప్పలేదు.

ప: ఆ స్టేట్‌మెంటులోని చాలా భాగం చెప్పాను.

ప్ర: మేజస్ట్రేట్ వద్ద మీరు స్టేట్‌మెంట్ ఇచ్చేముందు టైపు చేసిన దానిని పోలీసులు తీసివేసికొన్నారా?

ప: ఔను.

ప్ర: టైపు చేసిన స్టేట్‌మెంట్‌ను ఎన్నిసార్లు చదివారు?

ప: 3, 4 సార్లు చదివాను. పోలీసులూ చెప్పారు.

ప్ర: ఆదివారంరాత్రి పది గంటలకు మీ నాన్నగారు ఉంచుకున్న లలిత అనే బ్రాహ్మణయువతి మీ ఇంటికి వచ్చినట్లు, మేడపైకి వెళ్ళి 15 నిమిషాలలో వెళ్ళిపోయినట్లు పోలీసువారికి చెప్పారు.

ప: అది నిజంకాదు.

ప్ర: అర్ధరాత్రి సుమారు 11-30 గంటలకు మీ అమ్మ పైకివెళ్లారనీ, మీ తండ్రి ఆవేశంతో ఆమెను కొట్టారనీ చెప్పారు.

ప: అలా చెప్పలేదు.

ప్ర: మీ నాన్నగారు బాధను చించుకున్నారని, ఆలమారులన్నీ రివాల్వరుతో పగలగొట్టారనీ పోలీసులకు చెప్పారు.

ప: అలా చెప్పలేదు.

ప్ర: రాత్రి సుమారు 1 గంటకు రెండవబావగారు రివాల్వరు ఇచ్చి, దాని లోని గుళ్లను తీసివేయమని అడిగినట్లు చెప్పారు.

ప: చెప్పలేదు.

ప్ర: రాత్రి 1-30 గంటలకు మీనాన్న మేడమీదనుండి క్రిందకు వచ్చి మీఅమ్మను కొట్టారనీ అప్పుడు మీ నాన్నగారి నుండి ప్రమాణం తీసుకుని రివాల్వరును మీ అమ్మ ఇచ్చారని చెప్పారు.

ప: అలా పోలీసులకు నేను చెప్పలేదు.

ప్ర: ప్రమాణం చేశానో, లేదో గుర్తు లేదు.

ప్ర: మేజస్ట్రేట్ వద్ద ఇచ్చిన స్టేట్‌మెంటులో మీ నాన్నగారిపై నేరం ఉండే భాగాలు కొన్ని ఉన్నాయని మీకు తెలుసు.

ప: నన్ను అవిధంగా చెప్పమని మా నాన్న చెప్పినట్లు పోలీసులు చెప్పారు అంగుళల్ల అలా చెప్పాను.

ప్ర: పోలీసులు బలవంతం చేశారని మేజస్ట్రేట్‌తో చెప్పారా?

ప: వారు అడగలేదు; నేను చెప్పలేదు.

ప్ర: పోలీసు టైపు స్టేట్‌మెంటును గురించి పై అధికారులకు కంగిరికి ఫిర్యాదు చేయలేదా?

ప: లేదు.

ప్ర: రివాల్వరును గురించి మీరు, అమ్మగారు పంజుకున్నట్లు పోలీసులకు చెప్పలేదు.

ప: నేను చెప్పాను కాని పోలీసులు వ్రాసుకున్నారో, లేదో తెలియదు.

ప్ర: డబ్బువిషయంలో మీ అమ్మ, నాన్న ఘర్షణ పడినట్లు పోలీసులకు చెప్పలేదు.

ప: చెప్పాను.

ప్ర: మీ ఇంటికి సావిత్రి వచ్చినట్లు నౌకరు నాగభూషణం చెప్పాడని మేజస్ట్రేట్‌కు చెప్పారా?

ప: లలిత అనే చెప్పాను. సావిత్రి అనే పేరేగాను నేను అసలు చెప్పలేదు.

విచారణ రేపటికి వాయిదాపడింది.

ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు న్యాయశాస్త్ర సలహాదారు శ్రీ బత్తిన రామచంద్రరావు, శ్రీ కె. వి. రాఘవయ్య, శ్రీ తురగా వాసుదేవరావు, జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ బలరాజ్ మొదలియార్, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ యస్. రామచంద్రన్ తోడ్పడుతున్నారు. ముద్దాయి తరుపున శ్రీ జి. భాస్కరరావు వాదిస్తున్నారు. ఈయనకు శ్రీయుతులు వి. రామయ్య, ఆర్. బాలకృష్ణరావు, ఎ. యస్. రామదాసు సహాయం చేస్తున్నారు.

తూర్పు జర్మనీ వైజ్ఞానిక బృందం

మద్రాసు, నవంబరు 16: జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ (తూర్పుజర్మనీ) వైజ్ఞానిక బృందం నిన్న మధ్యాహ్నం విమానంలో హైదరాబాద్ నుండి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో వారికి మద్రాసు నాట్యసంఘం ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

ఈ జర్మనీ నాట్యబృందం ఇంతవరకు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, హైదరాబాదులలో ప్రదర్శనలు ఇచ్చారు. ఇక్కడి 17, 18 తేదీలలో రెండు ప్రదర్శనములు ఇస్తున్నారు.

ధరల నియంత్రణ ఉద్యోగుల నియామకం

హైదరాబాద్, నవంబరు 14:— ఆంధ్రప్రాంతంలో పది హేను మంది ధరల నియంత్రణ ఉద్యోగుల (ఇన్‌స్పెక్టర్లు) నియామకమును ప్రభుత్వం మంజూరుచేశారు. వీరు ధరలను నియంత్రించి గణాంకశాఖకు, వ్యవసాయశాఖ డైరెక్టరుకు ప్రతివారం వివిధవస్తువుల బోకుభరాలు, చిల్లరధరలలు ఎలా వున్నదీ తెలియజేస్తూవుంటారు. ఇకనాగ ఈ ఉద్యోగులు మార్కెటుకు కొన్ని నిర్ణీతవస్తువుల రాకపోకలు గూర్చికూడా గమనిస్తూవుంటారు.

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు

తగినంతఖర్చు కావడం లేదని ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 13: పక్షముగా అభివృద్ధికి అవసరమైనంతమొత్తం బ్లాక్‌లోని గ్రామాలలో ఖర్చు కావటంలేదని ముక్తల్ తాలూకా, ధన్వాడ పూర్వవిస్తరణ బ్లాక్‌ను ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

"సహకార సిద్ధాంతాలద్వారా పరిపూర్ణమైన భౌతిక, మానవాభ్యుదయమును సాధించటమే బ్లాక్ అభివృద్ధి కార్యక్రమం లక్ష్యం. గ్రామాలు స్వయంసమృద్ధము, స్వయం పరిపాలనా ప్రాంతాలు అయినప్పుడుగాని గాంధీజీ ఆశించిన రామరాజ్యము సాధ్యం కాదు" అని ఆర్థికమంత్రి చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "గ్రామాలకు పాఠశాలలు, రోడ్లు, ఇళ్లు, తదితర సౌకర్యాలు ఎన్నో ఏర్పాటు కావలసివుంది. తెలంగాణాలో సగటున యాకరానికి పంట దగుబడి ఆంధ్రలో వున్నంతకూడా లేదు. పూర్వదినాలలో గాక ఇప్పుడు గ్రామాల అభివృద్ధికి సర్వవిధాల కృషి జరుగుతోంది. ఆహారం సమయంలో విశేషాలమీద ఆధారపడేంతి కాలం మనకు మోక్షం లేదు." అన్నారు.

ప్రారంభంలో జిల్లాకలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం, తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షులు శ్రీ అచ్యుతరెడ్డి ఉపన్యసించారు.

ఏజన్సీలు - ఉద్యోగులు

20 జిల్లాల, 17 తాలూకా కేంద్రాల్లో రు. 75-125 వరకు సంపాదించి, స్వల్ప డిపాజిట్‌తో, వ్యాపారస్తులు, విద్యావంతులు ఏజంట్లుగా కావాలి. రూల్స్‌కు రు. 1. M. O. చిత్రరంజన్ ఎంటర్‌ప్రైజస్, హైదరాబాద్-1 కు పంపాలి.

శ్రీగోపాలకృష్ణా రైస్‌మిల్, మారీస్‌పేట తెనాలి, గుంటూరుజిల్లా.

మార్బల్ లాంటి కైపు నెం. M 2510 బాయిలర్ రేటింగు 337 మాన్యుఫాక్చరింగ్ 1927 యిలో ప్రెషర్ 120 గల బాయిలర్ సర్టిఫికెటు 25-7-59 నుంచి 24-7-60 వరకు లైసెన్సువున్నది. H. P. డబుల్ సిలిండర్ రామప్పు సింప్సన్ & జపరీస్ లిమిటెడ్ - ఇంగ్లండు యింజను దానికింద కండిషనైన బాయిలర్‌తో సహా అమ్మబడును.

తెనాలి, 13-11-59 } కోట చిన్నవెంకయ్య, మేనేజర్.

వేలము అమ్మకము

ఒక క్వాడ్ గ్రాస్ ప్రింటింగు మిషను అమ్మబడును. దీనితో వాలుగు పేజీల న్యూస్ పేపరు ఒకమారు ప్రింటు చేయవచ్చును. (2) ఒక పెఖుల్ డిమ్మి సిలిండరు ప్రింటింగు మిషను (ఫేనీ & కంపెనీ) ఒక కొర్టుబోర్డు కట్టరు, ఇతర అయిటములన్నూ, బషీర్‌బాగ్ పేలములో నెం. 60, కాచిగూడ, మైలాపూరు, మద్రాసులందలి డెయిలీ తెంతి ఆవరణలో 22-11-59 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లక్ష్మీ & కంపెనీ, అక్షరర్లు, మద్రాసు-5, వారిచే విక్రయింపబడును. పేలము వస్తువులను 20-11-59 తేదీన తనిఖీచేసికొనవచ్చును.

ఉపాధ్యక్షపదవికి డా॥ రావు రాజీనామా

న్యూఢిల్లీ, నవంబరు 16: ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ వి. కె. ఆర్. వి. రావు తమపదవికి రాజీనామా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు నిన్న రాష్ట్రపతికి తెలియజేశారు.

మచిలీపట్నం మునిసిపాలిటీ

వాటర్ వర్క్స్ (ఎలెక్ట్రికల్) సూపరింటెండెంటు ఉద్యోగములో నియమింపబడుటకు 24-11-59 తేదీన లేక అంతకుముందుగా కమిషనరుకు చేయవలసిన దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతమునిస్కేలు రు. 70-3-115 మరియు మామూలు అలవెన్సులు. ఉద్యోగము ఖాయమైనది. దరఖాస్తుదారులు జి. ఓ. నెం. 3750 L. & M, 21-9-32 మరియు చేటిబరకుంగల పరిధుల ప్రకారం అర్హతలు గలిగియుండవలెను. అర్హతలు, వయస్సు, లోగడ అనుభవమును అభ్యర్థులు తమ దరఖాస్తులో వివరించవలెను.

ఎస్. ఎం. మూర్తూజా,
మునిసిపల్ కమిషనరు, మచిలీపట్నం.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జుడికేచరులో ఒరిజినల్ జూరిసిడ్క్షన్
O. P. 234/57

1913, ఇండియన్ కంపెనీల చట్టం లోను, 1956, ఆక్టు I చట్టములోను ప్రభాకర్ గ్లాస్ వర్క్స్ లిమిటెడ్ (లిక్విడేషనులోనున్న కంపెనీ) విషయములోను

తూలధనము తిరుగు ఇచ్చుట:

ప్రిఫరెన్సు షేరుదారులకు మూలధనము వాపసు చేయుటలో మొదటి చర్యగా రూపాయి 1-కి 0-70 నయాపైసలు వంతున వాపసు చేయుటకు తీర్మానింపబడినదనియు పరుగు మొత్తం 1959 డిసెంబరు 14-వ తేదీనను, తరువాత పనిదినములలోను చెల్లించబడునియు, ఈ చెల్లింపు పై తేదీనుండి 1960 జూన్ 13-వ తేదీవరకు మద్రాసు హైకోర్టు, ఆఫీషియల్ లిక్విడేటర్ ఆఫీసులో చేయబడునియు ఈ నోటీసు ద్వారా ప్రకటించబడినది.

ఈ నోటీసు ప్రకారము డివిడెండు పొందగలిగిన ప్రతిఒక్కరికి ఆవిధంగా నోటీసు తప్పక చేరగలదనియు, అట్టి నోటీసు చూపనిచో, డివిడెండు చెల్లించబడదనియు తెలుపబడినది.

ఎ. అరుణాచలం,
ఆఫీషియల్ లిక్విడేటరు.

ఆంధ్రపత్రిక

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

దినపత్రికకుగాని, వారపత్రికకుగాని చందాదార్లుగా చేరగోరువారు ఈదిగువ కూపను కత్తిరించి పూర్తిచేసి సర్క్యులేషన్ మేనేజరుకు పంపించండి.

అయ్యా,

దిన పత్రికను/వార పత్రికను/భారతిని

పేరు: .....

అడ్రసు: .....

.....

కు తే.....ది నుండి పంపించ కోర్తాను.

ఇందుతో చందాకుగాను పంపిన మనియార్డరు రశీదు నం.....ను/పోస్టల్ ఆర్డర్ నం.....ను జతపరచుచున్నాను.

తేదీ. ..... }
స్థలం..... }

వంతకము.

చందా వివరములు

	దిన పత్రిక	వార పత్రిక	భారతి
1 సంవత్సరమునకు	రు. 28-00	రు. 13-00	రు. 12-00
6 మాసములకు	రు. 14-00	రు. 6-50	రు. 6-00
3 మాసములకు	రు. 7-00	—	—

శ్రీరామదాసు మోటారు ట్రాన్సుపోర్టు (ప్రైవేట్) లిమిటెడ్

లారీ డిపార్టుమెంటు ఫోను: 233 కాకినాడ

రెగ్యులరు పార్శిలు లారీ సర్వీసు



పార్శిల్సును వేగముగా సురక్షితముగా తీసికొని వెళ్ళుటయే *మాప్రత్యేకత

మా పార్శెలు లారీలు ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రములలో ప్రసిద్ధ వాణిజ్య కేంద్రముల మీదుగా నడుపబడుచున్నవి.

SRMT

ప్రస్తుతము ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రములమధ్యలవి నలుబదియారు ముఖ్య వ్యాపార కేంద్రములతో కటక్ నుండి విజయవాడ వఱకు నడపబడుచున్న మా పార్శెలు లారీ సర్వీసును, మా కాంట్రాక్టరులు, శ్రేయోభిలాషులు, అభిమానుల ప్రోత్సాహముచే

ది 20-11-59 తేదీనుండి

ఈ దిగువ సుదహరించిన మఱి నాలుగు ముఖ్యకేంద్రములతో ఆంధ్ర ముఖ్యపట్టణమగు హైదరాబాదు వఱకు నడపబడునని ఆనందముతో తెలియజేయుచున్నాము.

1. హైదరాబాదు (బేగం బజారు). ఫోను: 4933.
2. సికింద్రాబాదు (న్యూ జనరల్ బజారు, చిత్ర సినిమా వద్ద)
3. సూర్యాపేట (ట్రంకురోడ్డు పోస్టాఫీసు ఎదురుగా)
4. జగ్గయ్యపేట (వెంకటేశ్వరస్వామి వీధి, నేతాజీ చౌక్)

30 ఎకరాల పొలం భూస్థితికి గరిష్ఠ ప్రమాణం

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం సూచన

నరసాపురపుచేట, నవంబరు 11: అయిదుగురుండే వ్యవసాయ దారుని పుటు భారతి గరిష్ఠభూస్థితి ప్రమాణం, బాగా సాగయి నాలుకు రు 6,000 నుంచి రు 10,000 దాకా నికరాదాయ మిచ్చే 30 ఎకరాలని నిర్ణయించవలసి నదిగా భారతీయ జనసంఘం ఆంధ్ర ప్రదేశ్ శాఖ సర్వసభ్యసమావేశం ప్రభుత్వానికి సూచించింది. ఈనెల 7, 8 తేదీలలో ఈ సమావేశాలు శ్రీ జి. ఎస్. రామచంద్రమూర్తి అధ్యక్షతన ఇక్కడ జరిగినవి. కాంగ్రెసు పంకల్పించిన సహకార వ్యవసాయ విధానాన్ని ఒక తీర్మానంలో నిశితంగా విమర్శించి, రాష్ట్రంలో సహకారవ్యవసాయ విధానానికి వ్యతిరేకంగా జనసంఘం ఆర్భాటాన జరిగిన ప్రచారంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలెప్పుడు ఇకముందుకూడా ఈ ఉద్యమం సాగించుతామని వివరించారు.

అయిదుగురికంటే ఎక్కువ మంది వుండే వ్యవసాయదారుల కుటుంబాల భూస్థితిని పైన సూచించిన గరిష్ఠ ప్రమాణానికి మించి దామాషాపద్ధతిలో నిర్ణయించాలని, సాలుకు రు 1,000 నికరాదాయం ఇచ్చే మంచి పొలం కనిష్ఠ భూస్థితి ప్రమాణంగా నిర్ణయించాలని సూచించారు. భూమిసంస్కరణల విషయంలో జనసంఘం అభిప్రాయాలను విదితంచేసే విజ్ఞప్తిని ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించారు. వ్యవసాయ దారులలో అశాంతిని నివారించడానికి వీలుగా గరిష్ఠభూస్థితికి మించినభూమిని బంజర్లనూ భూములు లేని పేదలకు పంచే శాసనంతోపాటు ఇందుకు సంబంధించిన సంస్కరణ శాసనాలన్నింటినీ ఒకేసారి అసెంబ్లీలోకి తీసుకురావడం అవసరమన్నారు. ఈ చట్టాలకు సంబంధించిన వివాదాల పరిష్కారాధికారం సివిల్ కోర్టులకు మాత్రమే ఇవ్వాలన్నారు. పట్టణవాసుల ఆదాయాలకు కూడా గరిష్ఠపరిమితిని నిర్ణయించవలసినదిగా ఒక తీర్మానంలో సూచించారు. భారతి పరిహద్దులపై చైనా అతిక్రమణను తొలగించేందుకు భారత ప్రధాని చేసే అన్నిరకాలకృషినీ భారతీయ జనసంఘం సమర్థిస్తుందంటూ, జాతీయ వ్యతిరేక విధానాలను అవలంబించుతున్న భారతి కమ్యూనిస్టుపార్టీని వెంటనే నిషేధించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

బంగోలునుంచి మాచర్ల మీదుగా హైదరాబాదుకొక రైలుమార్గమూ, విశాఖపట్టణంనుంచి దోర్నకల్లుకు ఒక రైలుమార్గమూ వేయించవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

125 మంది ప్రదేశ్ ప్రతినిధులు సమావేశానికి వచ్చారు. సహకార వ్యవసాయ వ్యతిరేకోద్యమం తమతమ జిల్లాలలో ఎలావిధంగా జరిగినదీ జిల్లా జనసంఘం కార్యదర్శులు వివరించారు.

సహకార వ్యవసాయ వ్యతిరేక ప్రచారం గుంటూరులోని 3,000 గ్రామాలలో జరిగింది. 2000 ఎభిలు జరిగినవి. 2700 మంది గ్రామస్థుల సంతకాలతో విజ్ఞప్తులను రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్‌కు పంపించామని రాష్ట్ర జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. పి. రెడ్డి వివరించారు.

ఆంధ్రలో జనసంఘ కృషిని శనివారపేట సభలో వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ గోపాలరావు ఠాకూర్ వివరించారు. జనసంఘం విధానాలను వివరించి సహకార వ్యవసాయ విధానాన్ని నిశితంగా విమర్శించారు.

శనివారపేట సాయంకాలం శ్రీ జి.ఎస్. రామచంద్రమూర్తి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. చైనా విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ బి. వి. శాస్త్రి విమర్శించారు.

సహకారవ్యవసాయంవల్ల రాబోయే ప్రమాదాలను శ్రీ డి. ఎస్. పి. రెడ్డి వివరించారు. ఈ పద్ధతిని ప్రవేశపెట్టడంలో బలవంతమేమీ జరగబోదనీ, కేవలం ప్రజలను మోసంచేయ్యడం మాత్రమే నన్నారు. సహకార వ్యవసాయం అమలులోకి వస్తే రైతుస్థితి కూలీలస్థితికి దిగజారిపోతుందన్నారు.

స్వయం కృషులకు జనసంఘం అధికప్రాముఖ్యమిస్తుందని శ్రీ రామచంద్రమూర్తి చెప్పారు ఊహాకల్పితమైన సోషలిజం సాధించాలనే భ్రమలో ప్రజలకు జీవితావసరాలను ప్రస్తుతప్రభుత్వం సమకూర్చలేక పోతోందన్నారు. భారీ పరిశ్రమల కోసమని విపరీతంగా విదేశాలనుంచి అప్పు తెచ్చుకోడం ప్రమాదంగా పరిణమిస్తుందన్నారు. జనసంఘాన్ని బలపరచవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

డా॥ గోవిందరాజుల సుబ్బారావు, జాన్ మత్తయ్, కురాగంటి వీరరాఘవయ్యగారల మృతికి ఒక తీర్మానంలో సంతాపం ప్రకటించారు.

భారతి దేశవిదేశాలనుండి రక్షణలో మరణించిన కౌపలాదళాలకు చెందిన వీరుల మృతికి సంతాపం ప్రకటించారు.

న్యూఢిల్లీ, నవంబరు 15: ఇథియోపియా యువరాజు, ఆయన భార్య ఇవాళ ఇక్కడికి వచ్చారు. ప్రభుత్వ ఆతిథ్యంపై మన దేశంలో రెండు వారాలపాటు ఉంటారు.

ఇథియోపియా యువరాజు, ఆయన సతీమణి ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు. వీరు ఇక్కడ 15 రోజులపాటు ఉంటారు. ఈ 13 వ తేదీన డిమ్‌డమ్ విమానాశ్రయంవద్ద పశ్చిమబెంగాల్ మంత్రి అర్. అహమ్మద్ వీరికి స్వాగతం చెప్పారు.

బొంబాయి రాష్ట్రానికి బియ్యం అక్రమ రవాణా

బోధన్ మేజస్ట్రేటు 81 బస్తాల జప్తు

హైదరాబాద్, నవంబరు 16: జీవితావసర వస్తువుల చట్టంక్రింద 5 వేరువేరుపాయలు ఖరీదు చేసే 81 బస్తాల బియ్యాన్ని జప్తుచేస్తూ బోధన్ మునిసిఫ్ మాజిస్ట్రేటు వుత్తర్వు చేశారు.

బొంబాయి రాష్ట్రానికి ఎగుమతిచేసే నిమిత్తం 81 బస్తాల బియ్యాన్ని నవంబరు 14 వ తేదీ రాత్రి లారీ ఎక్కిస్తూవుండగా స్వాధీనం చేసుకున్నారు.

సాలూరా చౌకీపరిధిగల గ్రామీణప్రాంతం వారి నుంచి వినకుండా లారీ డ్రైవరు తప్పించుకొని పోవటానికి యత్నించాడు. అయితే పాయింటు గస్తీ తురాపు లతో పైకి చెప్పకట్టి లారీ నిలిచిపోయేటట్లు చేశారు. లారీ డ్రైవరు సాదుసింగ్, క్లీనరును అరెస్టుచేశారు. దరిమిలా వారిని మునిసిఫ్ మాజిస్ట్రేటు ముందు పెట్టగా వారికి మాజిస్ట్రేటు ఒక్కొక్కరు 200 జుర్మానా విధించారు. బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ జిల్లా సరిహద్దు ప్రాంతాలనుండి కొంగతనముగా బియ్యం బొంబాయికి విపరీతంగా రవాణా అవుతూవుంటే దీనిని నిగ్రహించుటకు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటేశ్వరరావు నాయకత్వమున ప్రత్యేకసిబ్బంది ఒకటి పని చేస్తోంది. నవంబరు 6 వ తేదీన ఒంటేమీద, గాడిదలమీద మహారాష్ట్ర ప్రాంతానికు చేరవేస్తూ వుండగా వంద బస్తాల బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

సాధుసుబ్రహ్మణ్యం దేశసేవ

షష్టిపూర్తి సందర్భమున ప్రముఖుల ప్రశంస

హైదరాబాద్, నవంబరు 15: ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి యాజమాన్యమున ఇవాళ గాంధీజీ అనుయాయులలో నొకరైన సాధు సుబ్రహ్మణ్యంగారి షష్ట్యబ్ది పూర్తి వుత్సవం (61 వ జన్మదినోత్సవం) జరిగింది. గాంధీ భవనంలో జరిగిన ఈ వుత్సవానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సాధు సుబ్రహ్మణ్యం 1898 లో కృష్ణాజిల్లా గ్రామంలో పుట్టారు. గాంధీజీ పిలుపునిచ్చి చదువుకు స్వస్తి చెప్పి పబర్తి ఆశ్రమంలో రాంజేశ్వరి వున్నారు. మహాత్మా గాంధీ ప్రారంభించిన వివిధ వ్యాపారాలలోను పాల్గొన్నారు. దండీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ఏకైక ఆంధ్రులు వీరు.

ఇటవల సుబ్రహ్మణ్యం కడపజిల్లాలో గ్రామదాన కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు. గాంధీదండు అనే పేరుతో వయ్యిమంది స్వచ్ఛంద సేవకులను తయారుచేశారు. విరిసివను అభినందిస్తూ కార్మికశాఖ మంత్రి డి. సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద సంఘపు అధ్యక్షుడు డాక్టరు ఎ. లక్ష్మీపతి, శ్రీ ప్రభాకర్, శ్రీ ఉ. కేశవరావు ప్రభృతి సర్వోదయ నాయకులు మాట్లాడారు.

కడెం డాముఎత్తు హెచ్చింపు

కుడివైపు కట్టడానికి శంకుస్థాపన

హైదరాబాద్, నవంబరు 16: కడెం డాము కుడివైపు కట్టడమునకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 12 వ తేదీన పునాదిరాయి వేసి పనికి ప్రారంభోత్సవం చేశారు. 8 వేల యకరాల ఆయకట్టుకు కొవలసినంత నీరు పెద్దకొలనవకుండా ప్రవహించుటకు వీలుగా డాము ఎత్తును పెంచుతున్నారు. ఈ నిర్మాణం జరుగుతోంది. 1961 జూన్ కల్లా ఈ నిర్మాణం పూర్తి కావాలని పని చేస్తున్నారు.

బాలసాహిత్యంలో ఆరవపోటీ

కేంద్ర విద్యాశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 15: బాలసాహిత్య రచనను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యాశాఖ ఆరవపోటీ ప్రకటించింది.

ఈ పోటీకి మొత్తం 80 బహుమానాలు ఏర్పాటు చేశారు. వీటిలో 15 బహుమానాలు రు 1000 చొప్పున, 15 బహుమానాలు రు 500 చొప్పున ఇస్తారు. రు 1000 చొప్పున ఇచ్చే బహుమానాలలో రెండు బహుమానాలను హిందీలో ఉత్తమ రచనలకు ప్రత్యేకించారు. మిగతా భాషలలోనివచ్చే ఉత్తమ రచనలకు ఒక్కొక్క బహుమతి లభిస్తుంది.

పోటీలో పాల్గొనదలిచేవారు 1960 మార్చి 30 వ తేదీలోగా తమ రచనలను పంపుకోవాలి.

చిన్నమొత్తాల పొదుపుపై పాటల పోటీ

హైదరాబాదు, నవంబరు 10: చిన్నమొత్తాల పొదుపుపై తెలుగు, ఉర్దూ, హిందీ భాషలలో వ్రాసిన పాటల పోటీ ఏర్పాటుచేశారు. ప్రతిపాటల 25 పంక్తులకు తగ్గకుండా, 50 పంక్తులకు హెచ్చకుండా వుండవలెను. అది సంగీతమార్పుకు అనువైనదిగా వుండి అందరినీ ఆకర్షించేదిగా వుండవలెను.

ప్రతిభావంతులలోనూ ఉత్తమమైన పాటలకి రు. 100/-లు, రు. 50/-లు చొప్పున రెండు బహుమతులు 12 పంక్తిన్నరాల జాతీయ ప్రణాళికా పొదుపు సర్టిఫికెట్ల రూపంలో ఇస్తారు.

ఎంట్రీలను మూడు ప్రతులలో హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌరసంబంధములశాఖ డైరెక్టరుకి ఈ నెల మొదలు ఒక నెలలోపుగా అందజేయవలెను. పోటీ నిబంధనలు తిరుతిరవి పరాలపై కార్యాలయం నుంచి స్వయంగా వచ్చినగానీ లేదా స్వంత చిరునామా వ్రాసిన కవరును పంపి పోస్టుద్వారా గాని తెలుసుకోవచ్చును.

చిల్లర దుకాణంపై దౌర్జన్యం

కాంటోన్మెంట్ సభ్యునితో సహా ఐదుగురి అరెస్టు

హైదరాబాదు, నవంబరు 16: బోలారంలో ఒక చిల్లర దుకాణంపై గతనెల 29 వ తేదీన దౌర్జన్యం జరిపారనే ఆరోపణపై వికింద్రాబాదు కాంటోన్మెంట్ బోర్డులోని ఒక ప్రజాసోషలిస్టు సభ్యునితో పాటు అయిదుగురు నిన్న సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంలో పోలీసులకు కావలసిన మరొక వ్యక్తి కనిపించటం లేదు. నిందితులపై భిషస్మృతి 147, 427 సెక్షన్ల క్రింద నేరారోపణ జరిగింది.

వీరంతా గతనెల 29 వ తేదీన బోలారంలోని ఒక చిల్లర దుకాణానికి వెళ్ళి గోధుమల బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నాడనే ఆరోపణపై దాని యజమానితో పోట్లాట పెట్టుకున్నారట. ఆ తరువాత మరో రెండు దుకాణాలపై దాడి చేసి రాళ్ళు రువ్వి కొంత నష్టం కలిగించారట.

ఈ సంఘటనమీద పోలారం పోలీసులకు ఫిర్యాదుచేయగా, వారు వికింద్రాబాదు కాంటోన్మెంట్ బోర్డులోని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ జంగాలాల్ [illegible] నిందితులు జామీనుమీద నిందితులందరినీ విడుదల చేశారు.

పత్రికా రచయితల జీతభత్యాల ఏర్పాటు

అమలు జరపని వారిపై చర్యకు శాసనం

న్యూఢిల్లీ, నవంబరు 16: పత్రికా రచయితలకు ప్రభుత్వం నిర్ణయించిన జీతభత్యాలు ఇచ్చే ఏర్పాటును అన్ని పత్రికలూ త్వరలో అమలు జరుపకపోతే, ఇందుకు ఒక శాసనం చేసే విషయమై ప్రభుత్వము ఆలోచించవలసి వస్తుందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో అన్నారు.

జీతభత్యాల ఏర్పాటును అమలు జరపకపోతే అపరాధం విధించటానికి ప్రస్తుతం అవకాశం లేదనీ, కనుక ఈ విషయమై ఏదో ఒకటి చేయవలసి వుంటుందనీ శ్రీ నందా అన్నారు. ఎక్కడైనా ఇచ్చిన జీతభత్యాల ఏర్పాటు విషయంలో పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద చర్య తీసుకోవచ్చు. కాని అంతి అనుకూలమైన పద్ధతి కాదు. అందుచేత ఇంకేమైనా చేయాలని అనుకొంటున్నాము.

ఈ ఏర్పాటు బాగానే అమలు జరిగింది. కాని అన్నిచోట్లా సమంగా జరగలేదు. అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం తనకేమీ పట్టనట్లు ఊరుకోజాలదు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వుద్యోగులు తలపెట్టిన లాంఛనపు సమ్మె విషయంలో ఉభయపక్షాల ప్రతినిధులనూ రెపు కలుసుకోబోతున్నాము. ఆ సమ్మెను నివారించేందుకు ఏదో ఒకటి చేయగలమనుకొంటున్నాను.

ప్రాంతీయసేన 10 వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 15: ప్రాంతీయ సైన్యపు పదవ వార్షికోత్సవం ఈ నెల 21 వ తేదీనంతటా జరుగుతుంది. రాజధాని ఢిల్లీలో ఉదయం 9 గంటలకు విన్యాసం ఉంటుంది. సేనాపతి జనరల్ తిమ్మయ్య చైనిక వందన స్వీకారం చేస్తారు. అనంతరం నగర వీధులలో ఊరేగింపు జరుగుతుంది. ఆ సాయంత్రం 4 గంటలకు ఢిల్లీ పురపాలక సంఘం పౌరులు ప్రాంతీయ సైనికులకు ఎర్రకోటవద్ద విందు చేస్తారు. ప్రధానమంత్రి హాజరవుతారు.

కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

న్యూఢిల్లీ, నవంబరు 16: కమ్యూనిస్టుపార్టీని నిషేధించగోరుతూ శ్రీ ఫ్రాంక్ అంథోనీ తీసుకురాదలచిన వీరామతీర్మానానికి అనుమతి నిరాకరించినట్లు లోక్‌సభ సభాపతి శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగార్ ఇవ్వాళ లోక్‌సభలో తెలిపారు.

సభాపతి శ్రీ ఆంథోనీ పంపినతీర్మానాన్ని చదివి 'ఈ సభ్యుడు ఒక వీరామతీర్మానంద్వారా ఒక పార్టీని నిషేధించగోరుతున్నాడు' అని అనగా సభ్యులు గొల్లున నవ్వారు.

శ్రీ ఆంథోనీ, ప్రతిపాదించదలచిన తీర్మానంలో ఇట్లావుంది: భారతీకమ్యూనిస్టుపార్టీవల్ల రాజ్యభద్రతకు పెద్దముప్పు వాటిల్లేటట్లు ఉన్నదికనుకనూ, ఆపార్టీ బాహాటంగా అనుసరిస్తున్న, చేస్తున్న దేశద్రోహ విధానాలూ, ప్రకటనలూ చైనా దురాక్రమణను ఆమోదించి, దురాక్రమణను ఇంకా ఆహ్వానించేదిగా వున్నదికనుకనూ ఆ పార్టీని నిషేధించాలి.

కీ. శే. శ్రీ చితా వెంకట్రాజు

నరసాపురం, నవంబరు 10: — ప్రముఖ జాతీయవాది. మచ్చపురి గ్రామ మాజీ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చితా వెంకట్రాజు మచ్చపురిలో 8 వ తేదీ మధ్యాహ్నం వారి స్వగృహమందు స్వర్గస్థులైనారు. మచ్చపురంలో బోర్డు ఉన్నతి పాఠశాల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, జగన్నాథస్వామి దేవస్థానాలను వెంకట్రాజుగారు స్థాపించారు. వయస్సు 70 సం॥ లు వీరికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి మృతికి సంతాప సూచకంగా మచ్చపురిలో పాఠశాలా, విల్లులు, గుడులు మూసివేశారు. (స్వ. వి.)

ఢిల్లీలో ప్రపంచ వ్యవసాయ సంత

భారత పశుగణ ప్రదర్శనం

న్యూఢిల్లీ, నవంబరు 14: ప్రపంచ వ్యవసాయ సంతలో భారతదేశంలోని రకారకాల పశుగణాన్ని ప్రదర్శించబోతున్నారు. గుర్రాలు, ఒంటెలు, పశువులు, కోళ్లు, బాతులు వగైరా అనేకం ఈ ప్రదర్శనలో ఉంటాయి. జాతీయ పశుగణాభివృద్ధి సంఘం ఈ సంతలో విశాలమైనశాల ఏర్పాటు చేస్తున్నది. హిమాలయాలలో వుండే జడల బర్రను కూడా ప్రదర్శనలో పెట్టేందుకు ఎయిర్ కండిషనింగు ఒక గది ఏర్పాటు చేస్తున్నాయి.

త్వరపడండి! అందరూ చూచితిరించుటకు ముక్కోటికి శ్రీరంగం

68 మంది కూర్చుని జనరల్ క్లాస్ 40 మందికి మాత్రమే!

శ్రీమతే రామానుజాయనమః

ది 9-12-59 న విజయవాడనుంచి శ్రీశైలం, హంపి, గోకర్ణం, బెంగుళూరు, మైసూరు, లేపాక్షి, తిరుపతి, అరుణాచలం, చిదంబరం, తంజావూరు, కన్యాకుమారి, రామేశ్వరం, మధుర, కుర్తాలం, పళని, శ్రీవిల్లిపుత్తూరు, మద్రాసులతో

సంపూర్ణ దక్షిణ దేశయాత్ర

40 రోజులు! 8500 మైళ్లు! ఎన్నెన్నో క్షేత్రాలు! ఇంతపెద్ద యాత్ర ఎవరూ వేయలేదు. టిక్కెట్ 1-కి రు. 210/-లు, అడ్వాన్సు రు. 35/- పంపి రిజర్వుచేసుకోండి!

కొద్ది టిక్కెట్లు మాత్రమే వున్నాయి. త్వరపడండి.

వివరాలకు: గీతా టూరిస్ట్ సర్వీసు (రిజిస్టర్డు)

పప్పుబజారు; విజయవాడ-1.

PRASADS



జేబు దొంగను మీరు క్షమిస్తారా?

టిక్కెట్టు లేని ప్రయాణికుడు మీద దబ్బిచ్చి సంపాదించిన స్థలాన్ని ఆక్రమించుకొని, తగిన సౌకర్యాలను మీకు లేకుండా జేసి, అరిచేతిన వాడైతే, పై పెచ్చు మీ మీద పవారీ చేస్తాడు. అతడు జేబు దొంగను రెండు రెట్లు మించరమే గాక. అంత కంటె కూడా చాలా అధమమన్న మాట.

అందుచే, జేబు దొంగలకు యివ్వని అణుమను టిక్కెట్టు లేని ప్రయాణీకుల కివ్వడంలో ఏమీ అర్థం లేదు.

టిక్కెట్లు తనిఖీ చేయు నిమిత్తమై మీ సహాయాన్నివ్వండి.

టిక్కెట్టు లేని ప్రయాణాలు ఆపుటలో మాకు తోడ్పడండి

ఆగ్నేయ రైల్వే
తూర్పు రైల్వే
ఉత్తర రైల్వే

మీ భవనములు ఇప్పుడు పూర్తిచేయండి!



ఎసిసి సిమెంటు ఇప్పుడు ఎంత కావలసిననూ ఆంధ్రప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద కంట్రోల్ ధరలకే దొరుకుచున్నది.

మీకు కావలసినంత సిమెంటును దిగువ పదహారింపబడిన గుంటూరు యందున్న ఎ. సి. సి. స్టాకిస్టుల వద్దనుండి గాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాజవీధి రోడ్, సికింద్రాబాద్ నుంచి గాని మీద తెప్పించుకోవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

గుంటూరులోగల మా రిజిస్టర్డ్ స్టాకిస్టులు

ఆలపాటి రామామూర్తి అండ్ కొ
పట్టం బజార్. గుంటూరు - ఫోన్: 350
బ్రాంచి: బ్రాడిపేట, 5 వ. వీధి. మొదటి అడ్డ రోడ్డు, గుంటూరు.
హెడ్ ఆఫీస్: హార్డ్‌వేర్ మార్కెట్. విజయవాడ. ఫోన్: 197
ఏ. కామేశ్వర రావు పట్టం బజార్ గుంటూరు.

బి. శేషగిరి రావు: గుంటూరు హెడ్ ఆఫీస్ బి. శేషగిరి రావు. విజయవాడ.
కోట పుల్లయ్య అండ్ సన్సు, ఏలూరు బజారు, గుంటూరు. ఫోన్ నెం. 387.
బ్రాంచి: పట్నం బజారు, గుంటూరు. కనకదుర్గ రోడ్డు, విజయవాడ.
కొల్లిపర హనుమయ్య, (అంగడి బజార్) గుంటూరు

SISTA'S—CMI-308-TEL

మంచి ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ

లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమందు నివసించియుండే వారందరూ-పిల్లలుగాని, పెద్దవారు గాని-మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము. ఆరోగ్యవంతులు నుండియే మనోల్లాసము చెందుదురు. ఎటువైనా, మురికి ఆరోగ్యానికి విడువవిప్రమాదము. మనమెంత జాగ్రత్తగా మన్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము - మురికితో వ్యాధికారక క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందరి ఆక్రమణను కడిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిముల బారినుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మిమ్ములను ఎంతోహాయిగా నుంచును!

L/P. 3-X32 TL బొంబాయిలోని హిందుస్థాన్ లీవర్ లి., వారిచే తయారు చేయబడినది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.